POSTAL REG NO GDP-38/2017-2019

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:**
సయ్యద్ రసూల్
నియాజ్
**ఉపసంపాదకులు:**
ముహమ్మద్
అక్బర్

# బదర్

తెలుగు వార పత్రిక
The Weekly
BADAR
Qadian
Telugu

సంపుటి
2
సంచిక
38
వార్షిక చందా
300/-రూ॥

www.akhbarbadrqadian.in

21 సెప్టెంబర్ 2017, 29 జుల్ హజ్ 1438 హి.ఖ, 21 తబూఖ్ 1396, హి.శ,

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగానే యున్నారు.

**(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*

**ప్లేగ్ వ్యాది వ్యాపిస్తున్న సమయంలో టీకా తీసుకోవలసిన అవసరం లేదని, అల్లాహ్ తాలా మనందరిని, నా గృహములో ఉన్న వారిని కాపాడునని, ఇతరుల కన్న మనమే సురక్షితముగా ఉండెదమని, కాని టీకాలు వేయించుకొను వారు ప్రాణ నష్టాన్ని చవి చేసెదరని నేను రచించిన కిస్తియే నూహ్‌లో భవిష్యవాణి చేశాను. చివరికి నేను తెలిపిన విధముగానే జరిగింది.**

**ప్రవచనములు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

41వ నిదర్శనము: 20 లేదా 21 సంవత్సారాల క్రితం నేనొక ప్రకటణను ప్రచురించాను. నిండు జీవితంను పొందు నలుగురు కుమారులను నేను నీకు అనుగ్రహిస్తానని దేవుడు నాతో చేసిన వాగ్దానమును ఈ ప్రకటణలో ప్రచురించాను. ఆ భవిష్యవాణిని గూర్చి "**మవాహిబు ర్రహ్మాన్**" లోని 139వ పేజిలో కూడ సూచన ప్రాయముగా వ్రాసాను. అనగా ఆ పంక్తిలో **అల్ హంద్ లిల్లాహిల్లజి వ హబలి అలల్ కిబరి అరబఅతన్ మినల్ బనీన వ అంజజ వఅదహు మినల్ ఎహ్సాని.** అనగా అల్లాహ్ తాలాకే సర్వ స్తోత్రములు, వృద్ధాప్యంలో అతడే నలుగురు కుమారులను అనుగ్రహించెను. తన వాగ్దానము (నేను నీకు నలుగురు కుమారులను అనుగ్రహించెదను) ను పూర్తి చేసెను. ఆ భవిష్యవాణి ప్రకారం అనుగ్రహించబడిన నలుగురు కుమారులు వీరే. మహమూద్ అహ్మద్, బషీర్ అహ్మద్, షరీఫ్ అహ్మద్, ముబారఖ్ అహ్మద్. వీరందరు నేడు జీవించే ఉన్నారు.

42వ నిదర్శనము: అల్లాహ్ తాలా బహుమానముగా ఐదవ కుమారున్ని కూడఅనుగ్రహించెదనని వాగ్దానము చేసెను. ఈ విషయమును తెల్పు భవిష్యవాణి గూర్చి కూడ "**మవాహిబు ర్రహ్మాన్**" లోని 139వ పేజిలో వ్రాసాను. ఆ భవిష్యవాణి పదాలు ఇలా గలవు. **వ బష్షర్ని బిఖామిసిన్ ఫి ఈనిన్ మినల్ అహాయాని**. అనగా నలుగురు కుమారులు కాకుండా బహుమానముగా అనుగ్రహింపబడు ఐదవ కుమారుడు ఏదేని అవసరానికి అనుకూలముగా జన్మించును అని అల్లాహ్ తాలా నాకు సువార్త వాణిని ఇచ్చెను. అతనిని గూర్చి అందిన మరొక దైవవాణిని చాలా కాలం క్రితమే అల్ హాఖమ్, అల్ బదర్‌లో ప్రచురించడం జరిగింది. ఆ దైవవాణి పదాలు ఈ విధముగా గలవు: **ఇన్న నుబష్షిరుక బి గులామిన్ నాఫిలతన్ లకా నాఫిలతన్ మినల్ హిన్‌ది.** అనగా నేను మరొక కుమారున్ని నీకు బహుమానముగా అనుగ్రహించెదను. అనగా కుమారుని కుమారుడు. ఈ కుమారుడిని నా ఇష్టాను సారముగా అనుగ్రహిస్తున్నాను. కావున మూడు నెలల క్రితం ఈ భవిష్యవాణి ప్రకారం నా పెద్ద కుమారుడు మహమూద్ అహ్మద్‌కు కుమారుడు జన్మించెను. ఆ కుమారునికి నాసిర్ అహ్మద్ అని కూడ నామకరణం చేయడమైనది. ఈ భవిష్యవాణి నాలుగున్నర సంవత్సరాల తరువాత పూర్తి అయినది.

43వ నిదర్శనము: ప్లేగ్ వ్యాది వ్యాపిస్తున్న సమయంలో టీకా తీసుకోవలసిన అవసరం లేదని, అల్లాహ్ తాలా మనందరిని, నా గృహములో ఉన్న వారిని కాపాడునని, ఇతరుల కన్న మనమే సురక్షితముగా ఉండెదమని, కాని టీకాలు వేయించుకొను వారు ప్రాణ నష్టాన్ని చవి చేసెదరని నేను రచించిన కిస్తియే నూహ్‌లో భవిష్యవాణి చేశాను. చివరికి నేను తెలిపిన విధముగానే జరిగింది.టీకాలు వేయించుకున్న అనేకులు వారి చూపును కోల్పోయారు. మరి కొందరి అవయవాలు పని చేయడం మానివేసాయి. వీటన్నింటిని మించి గుజరాత్ రాష్ట్రములోని మలక్వాల్ జిల్లాలో టీకా ద్వారా సుమారు 19 మంది ప్రాణాలు కోల్పోయారు.

44వ నిదర్శనము: సర్దార్ నవాబ్ ముహమ్మద్ అలి ఖాన్ మాలేరుకోట్ల రాజ్యాధికారి గారి కుమారుడు అబ్దుర్రహీమ్ ఖాన్ తీవ్ర జ్వరంనకు గురి కావడం వలన అనారోగ్యులైరి. ప్రాణం నిలబడు లక్షణాలు ఒక్కటి కూడ కనిపించలేని స్థితి. అనగా నిర్జీవ స్థితికి చేరుకొనెను. అప్పుడు నేను అతని కోసం దుఆ చేయగా అతనికి మృత్యు గడియలు ఆసన్నమైనట్లు తెలిసింది. అందుకు " ఓ అల్లాహ్! నేనతనికి అభయమిచ్చుటకు నిలుచెదను " అని దైవ సన్నిధిలో ప్రాధేయపడ్డాను. అందుకు అల్లాహ్ తాలా **మంజల్లజి యంష్ఫఉ ఇందఊ ఇల్లా బి ఇజ్నిహి** అనగా దైవానుగ్రహం లేకుండా అభయహస్తమునిచ్చుట ఎవరికి సాధ్యమగును?. అని సమాధానం ఇచ్చెను. అప్పుడు నేను మౌనం పాటించితిని. ఇంతలోనే ఏ మాత్రం వ్యవధి లేకుండా "**ఇన్నక అంతల్ మజాజ్** " అనగా అభయ హస్తము నిచ్చు అనుమతి నీకు ఇవ్వబడింది అనే దైవ వాణి అందినది. అప్పుడు నేను ఎంతో ఆవేధనతో, దు:ఖముతో అతని కోసం దుఆ చేశాను. అల్లాహ్ తాలా నా దుఆ ను ఆలకించెను. ఫలితముగా ఆ యువకుడు సమాధి నుండి బయటకు వచ్చిన మాదిరిగా జీవితంను పొందెను. నెమ్మదిగా ఆరోగ్య లక్షణాలు కనిపించ సాగెను. అతడు ఎంతగా క్షీణించెననగా అతడు చాలా కాలం తరువాత ఆరోగ్యవంతుడయ్యేను. శారీరకముగా కూడ పుష్టిగా తయారయ్యేను. నేటికి సజీవంగానే యుండెను.

45వ నిదర్శనము: నా ప్రాణ స్నేహితులు మౌల్వీ నూరొద్దీన్ గారి ఒక కుమారుడు మరణించెను. వారికి ఒక్కడే కుమారుడు. అతని మరణ వార్తను విన్న వ్యతిరేకులు ఇకపై మౌల్వీ గారు సంతాన రహితముగా ఉండును అనే ఆలోచనతో మూర్ఖత్వంతో ఆనందించసాగిరి. అప్పుడు నేను వారి కోసం దుఆ చేశాను. దుఆ తరువాత నీ దుఆ ఆమోదించబడిందని, ఫలితముగా ఒక కుమారుడు జన్మించునని అల్లాహ్ తాలా సువార్త నందించెను. అతడు కేవలం దుఆ వలనే జన్మించును అనునది ఇక్కడ నిదర్శనము. అంతేగాకా అతని శరీరంపై చాలా గడ్డలు ఉండునని కూడ తెలుపబడెను. ఫలితముగా మౌల్వీ గారికి ఒక కుమారుడు జన్మించెను. అతనికి అబ్దుల్ హయ్ అని నామకరణం చేయడమైనది. అతని శరీరంపై చాలా గడ్డలు వచ్చి మానిపోయెను. వాటి గుర్తులు నేటి అతని శరీరంపై గలవు. ఈ గడ్డల గుర్తులను అతని జననం కన్న ముందే ప్రకటణల ద్వారా ప్రచురించడం జరిగింది.

46వ నిదర్శనము: పంజాబ్ రాష్ట్రములో కేవలం ఒక్క ప్రాంతము తప్ప ఏ ఇతర ప్రాంతాలలో, జిల్లాలో ప్లేగు వ్యాదికి చెందిన ఆనవాళ్ళు, గుర్తులు లేని కాలంలో పంజాబ్ రాష్ట్రమంత ప్లేగ్ వ్యాది వ్యాపించునని, ఎక్కడ చూసిన ఈ వ్యాదియే కనిపించునని, వేల సంఖ్యలో ప్రజలు ఆ ప్లేగ్ వ్యాది బారినపడుదురని, గ్రామాలకు గ్రామాలు నామరూపాలు లేకుండ పోవునని, నలువైపుల శవాలే కనిపించునని అల్లాహ్ తాలా నాకు భవిష్యవాణి ద్వారా తెలుపెను. అంతేగాకా పంజాబ్ రాష్ట్రములోని అన్ని జిల్లాలో, అన్ని ప్రాంతాలలో ప్లేగ్ వ్యాదికి చెందిన నల్లటి మెక్కలను నాటినట్లుగా కూడ నాకు చూపడం జరిగింది. కావున నేను ఈ భవిష్యవాణిని కొన్ని వేల ప్రకటణ పత్రాలలో, పత్రికలలో ప్రచురింపజేసి దేశమంతట వ్యాపింపజేసాను. ఆ తరువాత కొంత కాలానికే అన్ని జిల్లాలో ప్లేగ్ వ్యాది సోకడం వలన నేటి వరకు సుమారుగా మూడు లక్షల మంది వరకు ప్రాణాలు కోల్పోయారు. ఇంకా కోల్పోతూనే ఉన్నారు. ప్రజలు తమను తాము మార్చుకోనంత వరకు ఈ ప్రాంతం నుండి ప్లేగ్ వ్యాది అంతమొందదని కూడ అల్లాహ్ తాలా నాకు తెలుపెను.

47వ నిదర్శనము: జమ్ము ప్రాంతానికి చెందిన చిరాఘ్ దీన్ అనే వ్యక్తి నా అనుచరత్వంను స్వీకరించెను. ఆ తరువాత నన్ను తిరస్కరించి, తనకు తానే స్వయముగా అవతార పురుషుడనని, ఈసా పరంపరలోని ప్రవక్తనని ప్రకటించుకొనెను. పైగా అతడు దజ్జాల్ అని నాకు నామకరణం చేసెను. ఈసా ప్రవక్త అతనికి ఒక చేతి కర్రను ఇచ్చినట్లుగా, ఆ కర్రతో దజ్జాల్ అని నామకరణం చేసినను నన్ను హతమార్చునని కూడ ప్రకటించుకొనెను. అందుకు నేను "అతడు దేవుని ఆగ్రహానికి గురి అయ్యి, ప్లేగ్ వ్యాదితో నాశనమగును" అని భవిష్యవాణి చేసితిని. ఫలితముగా అతడు ఏప్రిల్ 4, 1906 వ సంత్సరములో తన ఇరువురు కుమారులతో సహా ప్లేగ్ వ్యాదికి గురి అయ్యి మరణించెను.

48వ నిదర్శనము: హోషియార్ పూర్‌కు చెందిన మిర్జా అహ్మద్ భేగ్‌ను గూర్చి అతడు మూడు సంవత్సరాలలో మరణించునని భవిష్యవాణి చేశాను. ఫలితముగా అతడు మూడు సంవత్సరాలలోనే మరణించెను.

49వ నిదర్శనము: భూకంపంలు సంభవించునని భవిష్యవాణి చేశాను. పంజాబ్ రాష్ట్రములోని కొంత భూభాగములో వినాశంను సృష్టించు అతి భయంకరమైన భూకంపం వచ్చునని తెల్పునట్టి ఈ భవిష్యవాణి, అల్ హాఖమ్, బదర్ పత్రికలలో కూడ ప్రచురించబడినది. భవిష్యవాణి పదాలు ఈ విధముగా గలవు: "**భూకంప తాకిడి**", "**అఫతి ద్దియారు మహిల్లుహా వ ముఖాముహా**". కావున ఈ భవిష్యవాణి ఏప్రిల్ 4, 1905లో ఎంతో స్పష్టముగా పూర్తి అయినది.

50వ నిదర్శనము: ఈ భూకంపం తరువాత వసంత ఋతువులో మరొక భూకంపం వచ్చునని మరల భవిష్యవాణి చేశాను. ఈ భవిష్యవాణి పదాలు ఈ విధముగా గలవు: " వసంత కాలం మరల వచ్చెను, దేవుని వాక్కు మరల పూర్తి అయ్యేను". కావున పిబ్రవరి 28, 1906 వ సంవత్సరములో ఈ భూకంపం సంభవించింది. పర్వత ప్రాంతాలలో ధన, ప్రాణ నష్టాన్ని కల్గించి వినాశనాన్ని సృష్టించింది.

**(హఖీఖతుల్ వహి, రూహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 228-231)**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

## సంపాదకీయం:-

### అహ్మదియ్య జమాఅత్ ఆవశ్యకత :

ప్రపంచమును సంస్కరించుట, మానవులందరిని అల్లాహ్ సన్నిధికి చేర్చుట, అల్లాహ్ కలయికతో నిరాశచెందిన వారి హృదయాలలో అతని కలయిక నమ్మకమును కల్గించుట, మూసా, ఏసుకీస్తు ఇతర ప్రవక్తల కాలమునందు జీవించు మానవుల విధానమును తెల్పుట, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం కార్యము, సందేశము.

ఓ సోదరులారా! ప్రాచీన గ్రంధములు చదివి చూడుము. తమ పూర్వీకుల చరిత్ర చదివిచూడుము. వారి జీవితములు ప్రపంచకాంక్షలు గలవిగా నుండెనా ! వారి కార్యములు కేవలం ప్రపంచ యుక్తులతోనే నడిచెనా? అల్లాహ్ ప్రీతిని పొందుటకు వారు దివారాత్రులు ఏడ్చేవారు. కృతార్థులగువారు. అల్లాహ్ మహిమలకు, సంకేతములకు భాగస్వాములగువారు. ఈ జీవితమే వారికి ఒక ప్రత్యేకత నొసంగెను. కాని ఈకాలమునందు హిందువులు, క్రైస్తవులు, ఇతర జాతులకంటే ముస్లిములకు గల ప్రాముఖ్యత ఏమి? ఎట్టి ప్రత్యేకత లభించనిచో ఇస్లాం అవసరమేమి? ప్రత్యేకత గలదు. ఇది నిజము. కాని ముస్లిములు దానిని విస్మరించిరి. ఆ ప్రత్యేకత ఏమనగా ఇస్లాం నందు అల్లాహ్ సందేశము సదా వచ్చుచుండును. అల్లాహ్‌తో నేరుగా సంబంధము ఏర్పరుచుకొనవచ్చును. రసూలే కరీం సల్లల్లాహ్ అలైహి వసల్లం శుభములనగా ఇదేగదా! వారి శుభములనగా బి.ఎ లేదా యం.ఎ ఉత్తీర్ణులగుట కాదుగదా! ఒక క్రైస్తవుడు బి.ఎ లేదా యం.ఎ ఉత్తీర్ణులవడం లేదా? వారి శుభములనగా మనము ఒక పెద్ద పరిశ్రమను స్థాపించి నడపడం కూడ కాదుగదా? నేడు క్రైస్తవులు, హిందువులు, సిక్కులు ఇట్టి పరిశ్రమలు స్థాపించడంలేదా? నడపడంలేదా? మనము ఒక గొప్ప వ్యాపార సంస్థను స్థాపించి ఇతర దేశాలకు వ్యాపార వస్తువులను పంపుట కూడ కాదుగదా? ఇవి హిందువులు, క్రైస్తవులు, యూదులు కూడ చేయడం లేదా? రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం శుభములనగా మానవుడు వారి ద్వారా నేరుగా అల్లాహ్‌తో సంబంధము ఏర్పరుచుకొనుట, మానవుని హృదయము అల్లాహ్ చూడుట, అతని ఆత్మ వీరి ఆత్మతో ఏకమగుట, అతడు అతని మృధుమదురమైన సందేశమును వినుట. అతని కొరకు అల్లాహ్ తాజా సంకేతము, సూక్తులు బహిర్గమగుట మాత్రమే. ఎవరు ఇవి హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లా సల్లల్లాహు అలైహి వసల్లం బానిసత్వమును అంగీకరించనిదే ప్రపంచము నందు పొందలేడు. ఈ విషయము నందే హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుయాయులు ఇతర జాతుల కంటే ఉత్తములు. ఈవైపే హజ్రత్ మిర్జాగులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాతు వస్సలాం ముస్లిముల శ్రద్ధను మళ్ళించిరి. కనుమరుగైన ఈ ముత్యమును అల్లాహ్ నాకిచ్చెనని, పనికి రాదని విడిచిన ఈ సంపత్తును నాకు ప్రసాధించెనని, ఇదంతయు నాకు రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా, వారి విధేయతను అనుసరించడం వలనే లభించినదని, నాకీస్థానము కూడ వారి శుభములే కలిగించినవని, తనను నిరాకరించు వారి ముందు ప్రకటించెను. ఇవిగాక హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అనేకములైన గొప్ప కార్యములు చేసెను. కాని అవన్నియు ద్వితీయ స్థానమును ఆక్రమించు కార్యములు , కాని ధర్మమునకు లౌకికముపై ఉత్తమ స్థానము కల్పించుట, లౌకికముపై ఆధ్యాత్మిక విజయము కల్గించు కార్యములే అసలైన కార్యములు. నిశ్చయముగా ఈ మార్గము ద్వారనే ఇస్లామ్ ఇతర ధర్మములపై విజయము సాధించును. వేము ఫిరంగులతో, తుపాకులతో దేశాన్ని కూడ రక్షించెదము, ఈ ఆయుధాలతో కొంత మంది శత్రువులను కూడ జయించెదము. కాని ప్రపంచము మెత్తమును జయించు మార్గము మాత్రం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చూపిన ఆధ్యాత్మిక మార్గము ద్వారనే సాధ్యమగును. ఒక వ్యక్తి ముస్లిమైనప్పుడు, అతడు ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యత నిచ్చినప్పుడు, అతడు ఆధ్యాత్మిక విషయాలకు లౌకికి విషయాలపై అధిక్యతన నిచ్చినప్పుడు పాశ్చాత్య జాతుల ద్వారా మన దేశంలో వ్యాపించిన విలాసవంతమైన జీవితపు సాంస్కృతి దానికంతట అదియే అంతరించిపోవును. ఒకరి ప్రోద్భల్యముతో గాకుండా మానవుడు తమ ఆత్మాభిమానం మేరకు వ్యసనాలను వీడి నిరాడంబర జీవిగా జీవనం సాగించును. అతని మాటలలో ప్రభావం కల్గును. అతని చుట్టు ప్రక్కల వారు అతనితో ప్రభావితులై అతనిని అనుసరించెదరు. మక్కా వాసుల వలే క్రైస్తవులు, హిందువులు " **లౌకానూ ముస్లిమీనా** " తాము కూడ ముస్లిమైనచో ఎంత బాగుండునని ఆలోచించెదరు. కాలాను క్రమముగా మక్కా వాసుల వలే ఈ వాక్యము కార్యసిద్ధి దాల్చును. వారందరు ముస్లిములగుదురు. అందుకు గల కారణము మంచి నుండి ఎవరు కూడ చాలా కాలము వరకు దూరముండ లేరు. ముందు శ్రద్ధ కల్గును, ఆ తరువాత ఆశ పెరుగును, ఆ ఆశ ప్రయత్నముగా మారును. చివరికి మానవుడు ఆ అంశం వైపు ఆకర్షితుడగును. నేడు కూడ ఇదే జరుగుచున్నది. ముందు ముస్లింల హృదయాలలో ఇస్లాం ప్రవేశించును. అది వారి అణువణులో వ్యాపించును. ఫలితముగా ముస్లిమేతరులు కూడ అట్టి ముసల్మానులను తామంతట తామే అనుసరించుటకు సిద్ధమగుదురు. అప్పుడు ప్రపంచము ముస్లింలతో నిండిపోవును. ఈ విధముగా ఇస్లాం ప్రపంచమంతయు వ్యాపించును. చివరికి ప్రపంచమును జయించును.

ఓ సోదరులారా! ఈ చిన్నపాటి వ్యాసము నందు అహ్మదియ్య సందేశపు అంశాలనింటిని, నిదర్శనములను విపులీకరించలేను. సంక్షిప్త రూపంలో అహ్మదియ్యత్ ఉద్దేశము, అవసర విషయములను మీ ముందు వివరించగలిగాను. ధార్మిక ఉద్యమములు కేవలం లౌకిక సాధనములను అవలంభించి జయించలేవు. దీనిని శ్రద్ధగా చదువి ఆలోచించుము. ఆదమ్ అలైహిస్సలాంను మొదలుకొని నేటి కాలము వరకు ధార్మిక ఉద్యమములు వ్యక్తుల ప్రచారము, త్యాగాల వలనే సదా గెలుపొందుతే వచ్చాయి. ఇంత వరకు సఫలీకృతము గాని మార్గము నేడు కూడ సఫలీకృతము కాదు. ప్రపంచములో నేటి వరకు అల్లాహ్ సందేశములు వ్యాపించి విధానాల ద్వారనే హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సందేశము కూడ ప్రపంచము నందు వ్యాపించును. కావున తమ ప్రాణాలు, తమ సంతానములు, తమ కుటుంబము, తమ జాతులను గ్రహించి తమ దేశముపై దయ తలచి అల్లాహ్ సందేశమును చదివి అర్థము చేసుకొని గ్రహించుటకు ప్రయత్నించుమని మనవి చేయడమైనది. ఇలా జరిగినప్పుడే అల్లాహ్ కరుణ ద్వారములు మీ కొరకు తెరువ బడును. ఇస్లాం ప్రగతి కుంటుబడదు. మనము చేయు కార్యములు అనేకములు గలవు. మేము మీ రాకకై ఎదురు చూస్తున్నాము. కేవలం మహిమలతో గాకుండా ధర్మ ప్రచారంతోనే అల్లాహ్ చేకూర్చు ప్రగతి ముడిపడి యున్నది. మాతో కలసి ఈ బరువు బాధ్యతలను మీరు కూడ మోయండి. ఇస్లాం ప్రగతి కొరకు ఈ బరువు బాధ్యతలను మోయుట చాలా అవసరం. త్యాగము, నిస్వార్థత, అపనింద, పరిహాసము మెదలగు విషయములు ఈ మార్గములో ఎదురుపడును. ఈ విషయములను కూడ ముందుగానే గుర్తుంచుకోవలెను. కాని అల్లాహ్ మార్గమును అవలంభించగా వచ్చిన మరణమే నిజమైన జీవితమును ప్రసాదించును. ఈ మరణ వాత్సల్యం లేనివాడు అల్లాహ్ దరికి చేరుకోలేడు. ఈ మరణము స్వీకరించనిదే ఇస్లాం ప్రగతి సాధించదు. ఇస్లాం జయము నొందలేదు, అందుకే సహసించుము.

**(అహ్మదియ్య సందేశము పుట:28-30)**

## ఉపశాఖల వార్షిక సమావేశాల తేదీల ఆమోదము

సయ్యద్నా హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ భారత ఉపశాఖల 2017 వార్షిక సమావేశాలకు ఈ క్రింది తేదీలను తమ కరుణతో ఆమోదించినారు.

1. మజ్లిస్ అన్సారుల్లాహ్, మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య, అత్ఫాలుల్ అహ్మదియ్య లజ్న ఇమాఇల్లాహ్, నాసిరాతుల్ అహ్మదియ్య భారత్ సమావేశములు 13,14,15 అక్టోబర్ తేదీలలో (శుక్రవారము, శనివారము, ఆదివారము) జరుగును.

శాంతి నిలయమైన ఖాదియాన్ ఆధ్యాత్మిక వాతావరణములో జరిగే ఈ సమావేశములలో పాల్గొనుటకు అన్ని ఉపశాఖల స్త్రీ, పురుషులు ఇప్పటి నుండే సంకల్పించి సన్నాహాలు ప్రారంభించగలరు. ఈ సమావేశములు శిక్షణకు ఎంతో ఉపయోగపడును.

# జుమా ప్రసంగము

“ మీ ఉనికిలో పూర్తి పరివర్తన రావాలని అల్లాహ్ తాలా ఆశిస్తున్నాడు. ఆ పరివర్తనం మీ నుండి ఒక మరణంను కోరుకుంటుంది. ఆ మరణం తరువాత మీకది పునర్జన్మ నిస్తుంది.” మరల ఇట్లనిరి: “ మీరు పరస్పరం త్వరగా సయోధ్యత (విభేదాలు తొలిగించుకొని ఏర్పరుచుకొనే స్నేహం) ను కుదుర్చుకొనుము. తమ సోదరుల పాపములను క్షమించుము. ఎందుకనగా తమ సోదరునితో సయోధ్యతను కుదుర్చుకొనుటకు ఇష్టపడిని వ్యక్తి దుష్టుడు. అతడు వేరు చేయబడును, ఎందుకనగా అతడు విభేదాలను సృష్టిస్తున్నాడు.”

జమాఅత్ సభ్యులలో అనేకులు తమ ఉపన్యాసాలలో, ప్రబోధనలలో (దర్సులలో) ఈ ప్రవచనంను ప్రజల ముందు ప్రస్తావిస్తూనే ఉంటారు. “ నిజాయితి పరుడవై, అసత్యుని వలే కంపించుము ” అను ఈ వాక్యమును వివిధ సందర్భాలలో జమాఅత్ సభ్యులు తమకు అనుగుణమైన ఆధారముగా చెప్పుకుంటారు, మరి కొందరు తమ వ్యవహారాలను గూర్చి నాకు వ్రాస్తూ మేము ఈ విధానాన్ని అనుసరిస్తున్నను ప్రత్యర్థులు మాత్రం మాపై దౌర్జన్యం చేస్తూనే ఉన్నారని ఆవేధన వ్యక్తం చేస్తుంటారు.

“ మన జమాఅత్ సభ్యులు కేవలం పదాలకే అంకితమై పోకూడదు.” పదాలతోనే తమను తాము అహ్మదీయులని నిరూపించుకోకూడదు. మరల ఇట్లనిరి: “ బైఅత్ యొక్క స్వచ్ఛమైన లక్ష్యమును చేరుకొను వారు కావలెను.” మరల వారిట్లు తెల్పిరి: “అంతరంగికముగా కూడ పరివర్తనము చెందవలెను. కేవలం ఆచార వ్యవహారాలతో మీరు దేవున్ని సంతోషపర్చలేరు.” మరల వారిట్లు తెల్పిరి: “ ఒకవేళ అంతరంగికముగా పరివర్తనము చెందనిచో, మీకు ఇతరులకు ఎలాంటి వ్యత్యాసం ఉండదు.”

“ప్రతి వ్యక్తి చెడు లక్షణాలను, చెడు అలవాట్లను వీడి మంచి గుణాలను, మంచి అలవాట్లను అలవర్చుకున్నచో అతని కోసం అదే ఒక అద్భుతమని నేను భావిస్తున్నాను.” అనగా ఈ విధముగా మార్పు చెందడం, ఉన్నత ప్రామాణికమును పొందడం అనేది వారి కొరకు ఒక అద్భుతం, ఒక మహిమ వంటిది. మీలో ఏ మార్పు వచ్చింది?. మీరు బైఅత్ పరంపరలో చేరిన పిదప మీలో కల్గిన మార్పు ఏమిటి? అని ప్రజలు ప్రశ్నిస్తూనే ఉంటారు. చెడు అలవాట్లను వీడడం, ప్రవర్తనలలో ఉన్నత ప్రామాణికమును సాధించడమే ఒక అద్భుతం.

“ వాస్తవమేమనగా దేవుని అనుగ్రహం లేనిచో మానవునిలో గల అహకారం అంతము కాలేదు.” అనగా అహకారంను వీడలేము. అందుకే అల్లాహ్ తాలా అనుగ్రహమును పొందుటకు ప్రయత్నించాలి. “ ఇది అతి సూక్ష్మమైన బ్యాక్టీరియా వంటిది. అహంకార ధోరిణిని ప్రదర్శిస్తూ అల్లాహ్ హక్కుల, హద్దుల పరిధిని దాటు వారికి ఇది చాలా పెద్ద నష్టమును, కష్టమును కల్గించును. ఈ విధముగా వారు అతని దాసుల హక్కులను కూడ హరించి వేయుదురు. వీరు అజ్ఞానులు కాదు, వీరిలో అధికులు మౌల్వీ ఫాజిల్, ఉలమాలు, ముఫ్తీలు, సూఫీలు కూడ గలరు. అయినా కూడ వారు ఇలాంటి జబ్బుకు బాధితులైనారు.”

మనము వారి బోధనలను అనుసరిస్తూ ప్రజల పట్ల సానుభూతిని చూపు భాగ్యమును అల్లాహ్ తాలా మనకు కల్గించు గాకా!. సందిని కుదుర్చుకొను వారలముగా చేయును గాకా!, దైవారాధన యొక్క వాస్తవికతను అర్థము చేసుకొను భాగ్యమును కల్పించుగాకా!, సమాజంలో ప్రేమాను రాగాలను వ్యాపింపజేయు వారలమగుదుము గాకా!, ప్రాపంచిక కోరికలు మనపై ఆధిక్యతను చూపకుండు గాకా!, ఎల్లప్పు దేవుని అన్వేషణలో ఉండు వారమగుదుము గాకా!, ఇదే మన ప్రథమ కర్తవ్యమగును కాగా! ( ఆమీన్)

**సయ్యద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 18 ఆగష్టు 2017 (18 జహూర్ 1396 హి.ష) తేదీన బైతుల్ ఫుతుహ్, లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ ـ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِينَ ـ اَلرَّحْمٰنِ الرَّحِيمِ ـ مٰلِكِ يَوْمِ الدِّينِ ـ

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِينُ ـ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ ـ

صِرَاطَ الَّذِينَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّينَ ـ

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ పుస్తకం కిస్తి-ఏ-నూహ్‌లో ఈ విధముగా తెల్పిరి:

“ మీ ఉనికిలో పూర్తి పరివర్తన రావాలని అల్లాహ్ తాలా ఆశిస్తున్నాడు. ఆ పరివర్తనం మీ నుండి ఒక మరణంను కోరుకుంటుంది. ఆ మరణం తరువాత మీకది పునర్జన్మ నిస్తుంది.” మరల ఇట్లనిరి: “ మీరు పరస్పరం త్వరగా సయోధ్యత (విభేదాలు తొలిగించుకొని ఏర్పరుచుకొనే స్నేహం) ను కుదుర్చుకొనుము. తమ సోదరుల పాపములను క్షమించుము. ఎందుకనగా తమ సోదరునితో సయోధ్యతను కుదుర్చుకొనుటకు ఇష్టపడిని వ్యక్తి దుష్టుడు. అతడు వేరు చేయబడును, ఎందుకనగా అతడు విభేదాలను సృష్టిస్తున్నాడు.” మరల ఇట్లనిరి: “ వివిధ దశలలో వెలువడు మీ అహంకారములను మీరు పూర్తిగా వదలివేయుము. పరస్పర అసంతృప్తులను వీడుము. నిజాయితి పరుడవై, అసత్యుని వలే కంపించుము. ఫలితముగా మీరు రక్షించబడుదురు.” మరల ఇట్లనిరి: “ అహంకారముతో విర్రవీగకుము. ఏ ద్వారాల నుండి వీగిపోవుటకు మిమ్ము పిలువబడునో ఆయా ద్వారాలలో విర్రవీగు వారెవ్వరు వీగిపోలేరు. మీలో ఎవరైతే తమ సోదరుని పాపాలను అధికముగా క్షమించుదురో, వారే మీలో అందరికన్న ఉత్తముడు”.

(కిస్తి-ఏ-నూహ్, రూహానీ ఖజాయిన్ సంపుటి 19, పుట 12-13)

జమాఅత్ సభ్యులలో అనేకులు తమ ఉపన్యాసాలలో, ప్రబోధనలలో (దర్సులలో) ఈ ప్రవచనంను ప్రజల ముందు ప్రస్తావిస్తూనే ఉంటారు. “ నిజాయితి పరుడవై, అసత్యుని వలే కంపించుము ” అను ఈ వాక్యమును వివిధ సందర్భాలలో జమాఅత్ సభ్యులు తమకు అనుగుణమైన ఆధారముగా చెప్పుకుంటారు, మరి కొందరు తమ వ్యవహారాలను గూర్చి నాకు వ్రాస్తూ మేము ఈ విధానాన్ని అనుసరిస్తున్నను ప్రత్యర్థులు మాత్రం మాపై దౌర్జన్యం చేస్తూనే ఉన్నారని ఆవేధన వ్యక్తం చేస్తుంటారు.

గత జుమా ప్రసంగంలో నేను ఖజా మరియు తగాదాలకు చెందిన వ్యాజ్యములను గూర్చి కొన్ని విషయాలను చర్చించాను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ బోధనలలో పొందుర్చిన ఈ పదాలు, వారి(అ)ని అనుసరించే వారిలో ఆచరణాత్మకముగా చూడలనే వారి హృదయపూర్వక తపనకు నిదర్శనం. కిస్తి-ఏ-నూహ్‌లో పొందుపర్చిన బోధనలను మానవుడు పూర్తిగా చదివినచో చలించిపోవును. నేను ముందుగా తెల్పినట్లు ఈ కొన్ని పదాలను కూడ పదే పదే మనముందు సందర్భాను సారముగా వినిపించడం జరుగుతుంది. అయినా కూడ నేటికి మనలో కొందరు క్షమించుటకు, సయోధ్యతను కుదుర్చుకొనుటకు ముందుకు వచ్చిన వారిని తొందరగా స్వీకరించుటకు సిద్ధముగా లేరు.

కొన్ని క్షణాల క్రితం నేను మీకు వినిపించినట్లుగా “ మేము కంపిస్తున్నాము, సయోధ్యతను కుదుర్చుకొనుటకు ముందుకు వస్తున్నాము అయినా కూడ ప్రత్యర్థులు మాకు అన్యాయమే చేస్తున్నారు” అని కొందరు తమ ఆవేదనను వ్యక్తపరుస్తున్నారు. ఒకవేళ వీరి ప్రత్యర్థులు వీరిపట్ల వీరు చెప్పుచున్నట్లుగా వ్యవహరిస్తున్నచో వారి వ్యవహారమును దేవునికే అప్పగించుము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అట్టి వారిని గూర్చి “వారు వేరు చేయబడుదురు” అని తెల్పిరి. మరల ఈ విషయముపై మరొక చోట ఇట్లనిరి: “మొండి వైఖరి ప్రదర్శించు వాడు, క్షమించుటకు ఇష్టపడి వాడు నిర్భాగ్యుడు”.

(కిస్తి-ఏ-నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 13)

కావున మొండి వైఖరి ప్రదర్శించే వారిని భయంకరముగా హెచ్చరించడమైనది. వారు జాగృతి చెందాలి. వీరు ఒకవైపు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్ పరంపరలో చేరి, మేము ఎలాంటి అలజడులు సృష్టించము, అహంకారములను వదిలి వేయుదుము అని వాగ్దానము చేస్తూనే, మరోవైపు సయోధ్యత కుదుర్చుకొనుటలో విముఖతను చూపుతున్నారు. అలా అయినచో వీరు బైఅత్ వాగ్దానమునకు విఘాతం కల్పించిన వారగుదురు. బైఅత్ వాగ్దానమును నెరవేర్చని వారగుదురు.

వారు (అ) మరొక సందర్భములో ఈ విధముగా తెల్పిరి: “ మన జమాఅత్ సభ్యులు కేవలం పదాలకే అంకితమై పోకూడదు.” పదాలతోనే తమను తాము అహ్మదీయులని నిరూపించుకోకూడదు. మరల ఇట్లనిరి: “ బైఅత్ యొక్క స్వచ్ఛమైన లక్ష్యమును చేరుకొను వారు కావలెను.” మరల వారిట్లు తెల్పిరి: “అంతరంగికముగా కూడ పరివర్తనము చెందవలెను. కేవలం ఆచార వ్యవహారాలతో మీరు దేవున్ని సంతోషపర్చలేరు.” మరల వారిట్లు తెల్పిరి: “ ఒకవేళ అంతరంగికముగా పరివర్తనము చెందనిచో, మీకు ఇతరులకు ఎలాంటి వ్యత్యాసం ఉండదు.”

(మల్ఫూజాత్ సంపుటి 8, పుట 188. ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

బైఅత్ లక్ష్యమును పూర్తి చేయనిదే అల్లాహ్ ప్రీతిని పొందలేరని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఎంతో స్పష్టముగా వివరించిరి. అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటకు అతని దాసుల హక్కులను చెల్లిస్తూ, ఇతరులతో సయోధ్యతను కుదుర్చుకొంటూ, శాంతి యుతమైన జీవనంను కొనసాగించడం తప్పని సరి.

వారు(అ) తమ స్థితిగతులను వర్ణిస్తూ, వారి (అ)లో గల సహన శీలత, క్షమా ప్రపూర్ణత సామర్థ్యలను గూర్చి వివరిస్తూ తమను గూర్చి ఇలా చెప్పుకొనిరి: “ నేను ప్రమాణ పూర్తిగా చెప్పుచున్నాను. ఒకవేళ ఏ వ్యక్తి అయినా నన్ను వేల సార్లు అసత్యపరుడు, మోసగాడు అని పిలిచినా, నన్ను అన్ని రకాలుగా వ్యతిరేకించుటకు ప్రయత్నించినను, మరల అతడు నాతో సయోధ్యతను కుదుర్చుకొనుటకు ముందుకు వచ్చినచో, అతడు నన్ను ఏమని పిలిచాడు, నా పట్ల ఏ విధముగా వ్యవహరించాడు అనే ఆలోచనలు నా హృదయంలో కలుగవు, ఏనాడు కలుగలేవు.” మరల వారు మనకు హితోపదేశం చేస్తూ ఇట్లు తెల్పిరి: “ నా హితోపదేశం ఏమనగా, రెండు విషయాలను ఎల్లప్పుడు గుర్తుంచుకొనుము. ఒకటి దేవునికి భయపడుము. రెండవది నీ పట్ల నీవు సానుభూతి చూపించుకున్నట్లుగా నీ సోదరుల పట్ల కూడ చూపుము.” ఇతరులు నీతో నీ ఇష్టానుసారంగా వ్యవహరించాలని ఎలా నీవు కోరుకుంటున్నావో, అదే విధముగా నీవు కూడ నీ సోదరులతో వ్యవహరించుము. మరల ఇట్లనిరి: “ ఒకవేళ ఎవరితోనైన ఏదేని పొరపాటు లేదా తప్పిదము జరిగినచో వారిని క్షమించి వేయాలి. అంతేగాని వారిని ఎలాంటి ఒత్తిడికి గురి చేయకూడదు, వారిపై ఎలాంటి కుట్రలు, కుతంత్రాలు చేయకూడదు.”

(మల్ఫూజాత్ సంపుటి 9, పుట 74. ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

నేడు ప్రపంచములో ఎక్కడ చూసిన అల్లరులు, గొడవలు జరుగుచున్న నేపథ్యంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్ పరంపరలో చేరి ఎంతో సురక్షితముగా ఉన్నామని భావించుకునే మనము, ఈ ప్రపంచ అల్లరుల నుండి విద్వేషాల నుండి అల్లాహ్ తాలా మనలను దూరముగా ఉంచినందునకు మనము ఎల్లప్పుడు అతనికి కృతజ్ఞతలు తెల్పుకోవాలనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. మన స్వంత విషయాలలో, ఇతరుల వ్యవహారాలలో సున్నిత వైఖరిని ప్రదర్శిస్తూ, సయోధ్యతను కుదుర్చుకొనుటకు ప్రయత్నించినప్పుడే మనము వాస్తవముగా సురక్షితముగా ఉండగలము. అలా కానిచో మనము కేవలం మాటలకే పరిమితమైన వారమగుదుము. అంతేగాకా హజ్రత్ మసీహ& మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్‌లో చేరినందుకు మాకు ప్రయోజనం చేకూరినదని మనం ప్రకటించుకునే మన వాగ్దానాలు కూడ కేవలం నామ మాత్రపు వాగ్దానాలు గానే మిగిలిపోవును. దానిని మనం వాగ్దానము అనవచ్చును, కాని అందులో వాస్తవము ఉండదు. మన ప్రవర్తనలు తమ పూర్తి స్వభావములను ప్రదర్శిస్తూ, ప్రకాశవంతమైనప్పుడు మనము ప్రయోజనం పొందు వారమగుదుము. సానుభూతి, సయోధ్యత ఈ రెండు విశిష్టమైన లక్షణాలు. వీటిని అలవర్చుకోవాలని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పదే పదే మనకు సూచించారు. కావున అహ్మదీయులందరు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధను కనబర్చాలి. వారి ప్రవచనాలు మరి కొన్ని గలవు. తమ పుస్తకాలలో, సంభాషణల సంపుటిలలో ఈ ప్రవచనాలను వారు పొందుపర్చిరి.

హదీసులో కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విషయమును ఈ విధముగా పేర్కొనిరి: “ ఇతరులను క్రింద పడవేయువాడు శక్తిమంతుడు కాదు, తన ఆగ్రహంను నిగ్రహించుకొన్న వాడే అసలైన శక్తి వంతుడు”

(సహీ బుఖారి, కితాబుల్ అదబ్, బాబ్ అల్ హజర్ మినల్ ఘజబి, 6114)

అందుకే ఒక విశ్వాసి ఇలాంటి విశిష్ట లక్షణాలను ప్రదర్శించాలి. ఆవేశం వచ్చినప్పుడు తనను తాను నిగ్రహించుకోవాలి. ఏ అవిశ్వాసి ఈ విషయాలను ఆచరించదు. పైగా అతనికి ఈ బోధనలు ఆశ్చర్యకరమైనవిగా కనిపించును. హజ్రత్ అలి రజియల్లాహ్ తాలా అనుహ్ గారితో కూడ ఒక సంఘటన జరిగింది. ఒకసారి వారు తమ శత్రువును ఓడించి నేలపై పరుండబెట్టి అతనిపై కూర్చొనెను. అతనిని హత మార్చుటకు కూడ సిద్ధమయ్యేను. ఇంతలోనే అతడు వారి ముఖముపై ఉమ్మివేసిరి. ఫలితముగా వారు అతనిని వదిలి వేసిరి. ఈ ఆశ్చర్యపోయిన ఆ శత్రువు నీపై ఉమ్మివేసిన కూడ నన్ను ఎందుకు విడిచి పెట్టావని ప్రశ్నించెను. అందుకు వారిట్లు సమాధానం ఇచ్చిరి: “ నీవు ఇస్లాంకు అంతమొందించుటకు యుద్ధములో పాల్గొన్నందున నేను నిన్ను శత్రువవుగా భావించి హతమార్చ దలచితిని. కాని నీవు నాపై ఉమ్మివేయడం వలన ఇప్పుడు ప్రత్యక్షముగా నీవు నా శత్రవైనావు. నా ప్రతిష్టత కోసం ఇతరులను హతమార్చాలని నేను ఎన్నడు కోరుకోలేదు. అందుకే నేను నిన్ను క్షమించి వదిలి వేశాను.” మన పూర్వికులు ప్రదర్శించిన ఈ విశిష్ట లక్షణాలు మనకు ఆదర్శప్రాయముగా చరిత్రలో పొందుపర్చడం జరిగింది.

(అల్ ఫఖ్రీ ఉసూలి రియాసత్, తారిక్-ఏ- ములూక్, రచయిత ముహమ్మద్ అలి తంత్రి అలి గారు, అనువాదము: మౌలానా ముహమ్మద్ జాఫర్ షా పుల్వారి, పుట 68, ప్రచురణ సఖాఫత్ ఇస్లామీయ సంస్థ, లాహోర్ 2007)

కావున తన ఆగ్రహాన్ని నిగ్రహించుకొని, సయోధ్యతను కొదుర్చుకొనటయే ఒక విశ్వాసి ప్రత్యేకత. కాని అవిశ్వాసికి ఈ విషయాలు ఏవి అర్థం కావు. ఈ విశ్వాస లక్షణాలనే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ మనలో కల్గింపజేయాలని చూసిరి. ఫలితముగా మన ప్రతి పని ద్వారా స్వచ్ఛమైన ఇస్లాం బోధనలు బహిర్గతము కావలెను.

క్షమాగుణం, మన్నించు తత్వం, సంధి కుదుర్చుకొను బోధన భావాలు గల స్వచ్ఛమైన ఇస్లాం వ్యాప్తి చెందవలెను.

మరొక సందర్భములో ఈ హదీస్‌ను గూర్చి వివరిస్తూ హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక భేటిలో ఈ విధముగా తెల్పిరి:" మన జమాఅత్‌కు కండలు తిరిగిన ఉస్తాద్‌ల అవసరము ఏ మాత్రము లేదు." మనకు శరీర దృఢత్వం కల్గిన వారు, ఉస్తాదుల వంటి వారి అవసరం లేదు, మరల ఇట్లనిరి: " కేవలం తమ ప్రవర్తనల పరివర్తనం కోసం ప్రయత్నించేవారు మాత్రమే కావాలి." తమ ప్రవర్తనలను పరివర్తనం చేసుకుని ఉన్నత ప్రామాణికానికి చేరుకొనువారు కావాలి. " సత్యమేమనగా ఒక పర్వతాన్ని తన శక్తితో తన స్థానము నుండి మరొక చోటుకు కదిలించేవాడు శక్తి వంతుడు కాదు, తన ప్రవర్తనలను పరివర్తింపజేసుకొను సామర్థ్యం గలవారే అసలైన శక్తి వంతులు." తనను తాను నిగ్రహించు కొనువాడు, తన ప్రవర్తనలను ఉన్నత ప్రామాణికమునకు అనుగుణముగా తీర్చిదిద్దు కొనువాడు. "కావున గుర్తుంచుకోవలసిన మరొ విషయం ఏమిటంటే మీ శక్తి సామర్థ్యాలనింటిని మీ ప్రవర్తనల మార్పు కోసం ఖర్చు చేయము. ఎందుకనగా వాటిని స్వచ్ఛమైన శక్తి సామర్థ్యాలు, ధైర్య సహసాలని అందురు. "

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 140. ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

కావున ఇదే మన జీవిత లక్ష్యము కావలెను.

మరొక సందర్భములో, మరొక సమావేశములో హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి:

"ప్రతి వ్యక్తి చెడు లక్షణాలను, చెడు అలవాట్లను వీడి మంచి గుణాలను, మంచి అలవాట్లను అలవర్చుకున్నచో అతని కోసం అదే ఒక అద్భుతమని నేను భావిస్తున్నాను." అనగా ఈ విధముగా మార్పు చెందడం, ఉన్నత ప్రామాణికమును పొందడం అనేది వారి కొరకు ఒక అద్భుతం, ఒక మహిమ వంటింది. మీలో ఏ మార్పు వచ్చింది?. మీరు బైఅత్ పరంపరలో చేరిన పిదప మీలో కల్గిన మార్పు ఏమిటి? అని ప్రజలు ప్రశ్నిస్తూనే ఉంటారు. చెడు అలవాట్లను వీడడం, ప్రవర్తనలలో ఉన్నత ప్రామాణికమును సాధించడమే ఒక అద్భుతం. మరల ఇట్లనిరి: " ఉదా॥ అతిగా ఆవేశపడు, కోపాన్ని చూపించు వ్యక్తి ఆ చెడు అలవాట్లను వదిలివేసి, మృదు స్వభావంను, ఉదారత్వంను అలవర్చుకొన్నచో లేదా లోభితనంను వీడి ధాన గుణమును అలవర్చుకున్నచో, అసూయను వీడి సానుభూతిని అలవర్చుకున్నచో దీనిని ఒక అద్భుతమే అందురు. " చెడు అలవాట్లను వీడి, మంచి లక్షణాలను అలవర్చుకోవడం, కోపాన్ని వదిలివేసి, మృదు స్వభావమును, లోభితనంను వీడి ధాన గుణమును అలవర్చుకోవడం, అసూయను వదిలి , ఇతరుల పట్ల సానుభూతిని చూపడం వంటివి అలవర్చుకున్నచో అది ఒక అద్భుతమే అనబడును. ఈ మార్పులో మీలోని ప్రతి ఒక్కరిలో రావాలి. మరల ఇట్లనిరి: "అదే విధముగా స్వార్థమును, స్వ ప్రయోజనాన్ని వదిలి, వినయ విధేయతలను అలవర్చుకున్నచో ఈ వినమ్రతయే ఒక అద్భుతం అనబడును. కావున మీలో ఎవరు ఒక అద్భుత శక్తిగా ఎదగాలని ఆశించరు?. ప్రతి ఒక్కరు ఒక అద్భుత శక్తిగా ఎదగాలని ఆశిస్తారు. కావున ఇదే ఒక శాశ్వత, సజీవ అద్భుతానికి నిదర్శనం. ఒకవేళ ఏదేని అద్భుతం శాశ్వతముగా ఉండదలచినచో అది ఈ ఒక్క అద్భుతమే. చెడు అలవాట్లను, చెడు లక్షణాలను వీడి మంచి లక్షణాలను అలవర్చుకోవడం వంటి మార్పునే తమలో కల్గించుకోవాలి. అప్పుడే ఇది అద్భుత మనబడును. మరల ఇట్లనిరి: " మానవుడు ప్రవర్తనలను చక్కదిద్దుకోవాలి. ఎందుకనగా దీని ప్రభావం ఏనాటికి అంతరించి పోదు, పైగా చాలా కాలం వరకు వీటి నుండి లాభాలను పొందవచ్చును." ఒక విశ్వాసి సృష్టి మరియు సృష్టి కర్త మధ్య ఒక వారధిగా నిలువవలెను. అనగా అల్లాహ్ తాలా దృష్టిలో, అతని దాసుల దృష్టిలో ఒక మహత్తర శక్తిగా నిలువవలెను. మరియు అల్లాహ్ హక్కులను, అతని దాసుల హక్కులను నెరవేర్చవలెను. మరల ఇట్లనిరి: " అనేక మంది దుష్టులు, తిరుగుబోతులు ఏ అద్భుతాలను కూడ గుర్తించరు. కాని పరివర్తనలతో కూడిన మర్పు ముందు మాత్రం తప్పక శిరస్సు వంచెదరు." పెద్ద పెద్ద నేరస్తులు, దుష్టులు, దుర్మాగులు గొప్ప గొప్ప అద్భుతాలను చూసినను వారి స్థితిలో ఎలాంటి మార్పు రాకుండెను. కాని ప్రవర్తనంలో పరివర్తనంను చూసి వారు కూడ నిశ్చేష్టులైరి. " వాటిని స్వీకరించి, వాటిని అనుచరించడం తప్ప వారికి మరే దారి కనిపించలేదు. అనేకులు ప్రవర్తనల మార్పును చూసే ఇస్లాం ధర్మమును స్వీకరించినట్లుగా వారి జీవిత చరిత్రను చూసినచో మనకు తెలుస్తుంది."

( మల్ఫూజాత్ సంపుటి 1, పుట 141-142, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

వారు (అ) ఈ విషయమును తెల్పుచున్న సమయంలో వారి (అ) ద్వారా కూడ ఇందుకు తగిన ఒక ఆచరణాత్మక ఘటన కూడ చోటు చేసుకుంది. ఈ విషయమును నేను గతంలో కూడ మీ ముందు ప్రస్తావించాను. ఆ సమయంలో ఇద్దరు సిక్కులు వచ్చికూర్చొని ఆ సమావేశంలో అనసర విషయాలను గూర్చి మాట్లాడుకోసాగిరి. తిట్టుకోవడం కూడ మొదలు పెట్టిరి. గాలి మాటలు మాట్లాడ సాగిరి, వారి (అ) సమావేశంలో కూర్చొని వీరి ఇష్టము వచ్చినట్లు ప్రవర్తించసాగిరి. హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారిని ఏమనకుండా, నిశబ్ధముగా వారి మాటలను వినసాగిరి. వారి (అ) ఈ చర్యను చూసి ప్రతి ఒక్కరు హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ప్రవర్తనల ఉన్నత ప్రామాణిక స్థాయి ఎంత గొప్పగా ఉన్నదో చూడుమని పరస్పరం అభిప్రాయపడసాగిరి. వాస్తవానికి అది వారు (అ) నిర్వహించిన సమావేశం, వారి ప్రాంతము, ఆ సమావేశమంతయు అహ్మదీయులతో నిండి యుండెను. అయినా కూడ హుజూర్ (అ) వారిలో ఏ ఒక్కరికి ఆ వ్యక్తులను మందలించుటకు అనుమతించలేదు. వారికి ఇష్టమొచ్చినట్లు మాట్లాడుకొనిరి, తిట్టుకొనిరి, చివరికి వెళ్లిపోయిరి. ఆ తరువాత వారిని పోలీసులు పట్టుకొని తీసుకెళ్ళిరి.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 142, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

తమ అనుచరుల ముందు తమ ఉన్నత ప్రామాణికములను కూడ హుజూర్ (అ) ప్రదర్శించిరి. ఒక వేళ మానవునిలో గల అహంకారం అంతము కానిచో అతని దైవారాధనపై కూడ విశ్వాసం ఉండదనే విషయమును తెల్పుచూ హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి:

" వాస్తవమేమనగా దేవుని అనుగ్రహం లేనిచో మానవునిలో గల అహకారం అంతము కాలేదు." అనగా అహకారంను వీడలేము. అందుకే అల్లాహ్ తాలా అనుగ్రహమును పొందుటకు ప్రయత్నించాలి. " ఇది అతి సూక్ష్మమైన బ్యాక్టీరియా వంటిది. అహంకార ధోరిణిని ప్రదర్శిస్తూ అల్లాహ్ హక్కుల, హద్దుల పరిధిని దాటు వారికి ఇది చాలా పెద్ద నష్టమును, కష్టమును కల్గించును. ఈ విధముగా వారు అతని దాసుల హక్కులను కూడ హరించి వేయుదురు. వీరు అజ్ఞానులు కాదు, వీరిలో అధికులు మౌల్వీ ఫాజిల్, ఉలమాలు, ముఫ్తీలు, సూఫీలు కూడ గలరు. అయినా కూడ వారు ఇలాంటి జబ్బుకు బాధితులైనారు." కేవలం మూర్ఖులే అల్లాహ్ తాలా హక్కులను, అతని దాసుల హక్కులను హరించి వేయడం లేదా అవకాశం దొరికినప్పుడు ప్రజల హక్కులను హరించి వేయుటకు ప్రయత్నించడం వంటివి చేయడం లేదు. హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినట్లుగా చదువుకున్న వారు, అన్ని తెలిసిన వారు, ఉలమాలు, ధార్మిక పండితులు ముఫ్తీలు, సూఫీలు, నాయకులు మొ॥

వారందరు హక్కులను హరించి వేయు జబ్బుకు గురి అయినారు. వారికి అవకాశం దొరకినచో అన్నింటిని మరచిపోవుదురు. అల్లాహ్ హక్కులు, అతని దాసుల హక్కులు, ప్రవర్తనల ఉన్నత ప్రమాణాలు ఏమియు వారికి గుర్తుండవు. మరల ఇట్లనిరి: " అట్టి విగ్రహాలను వీడడమే వీరత్వం, వాటిని గుర్తించడమే వివేకం, విజ్ఞానం అనబడును. ఈ విగ్రహాల వలనే ఇరు వర్గాల వారి మధ్య దాంభిక భీజము మెలకెత్తును. వేలాది మంది రక్తం చిందించబడును. ఒక సోదరుడు మరొక సోదరుని హక్కును హరించి వేయును. వీటి వలనే కొన్ని వేల చెడు గుణాలు, చెడు అలవాట్లు ప్రబలిపోవుచున్నవి. ప్రతి రోజు, ప్రతి క్షణం ప్రబలడంను మనం చూస్తునే ఉన్నాము. దేవున్ని ఒక నిర్జీవ శక్తిగా భావించి సాధానలపైనే అతిగా ఆధార పడుతున్నారు. దైవారాధన వాస్తవమును గ్రహించిన వారు చాలా తక్కువ మంది గలరు. ఈ విషయమునే వారి ముందు ప్రస్తావించినచో ఏమిటి మేము ముసల్మానులము కాదా? కలిమా చదవడం లేదా? అని వెంటనే ప్రశ్నించెదరు. విచారకరమైన విషయం ఏమిటనగా కేవలం నోటి ద్వార కలిమను పఠించడమునే దైవారాధనగా భావిస్తున్నారు." దైవారాధన యొక్క సరైన అర్థంను, భావంను వారు సరిగా అర్థం చేసుకోలేదు. లా ఇలాహ ఇల్లల్లాహు ముహమ్మదు ర్రసూలుల్లాహ్ పఠించినచో చాలని భావించేవారు.

మరల ఇట్లనిరి: " నేను ఖచ్చితముగా తెల్పునదేమనగా, ఒకవేళ మానవుడు కలిమా తయ్యిబా వాస్తవాన్ని గ్రహించి, దానిని ఆచరణాత్మకముగా చూపినచో అతడు ఎంతో అభివృద్ధి చెందును. దేవుని చిత్రాతి విచిత్రమైన ఎన్నో అద్భుతాలను అతడు వీక్షించును. ఇక్కడ నేను కేవలం ఒక సాధరణ ఉపన్యాసకుడిగా మరియు ఏదో ఒక కథను వినిపించుటకు గాని నేను మీ ముందు నిలబడలేదనే విషయమును మీరు గ్రహించుము. అల్లాహ్ తాలాకు నాకు అప్పగించిన సందేశమును మీకు అందించ వలసి యున్నది. ఈ సందేశమును ఎందరు వింటారు? ఎందరు వినరు? ఎందరు ఆచరిస్తారు? ఎందరు ఆచరించరు? అనే బాధ నాకు లేదు. ఎందుకనగా ఇందుకు సమాధానం మీరే ఇవ్వవలసి యుండును. నేను కేవలం నా బాధ్యతను నెరవేర్చుతున్నాను. అనేకులు నా జమాఅత్‌లో చేరినట్లు, దైవ ఏకత్వంను స్వీకరించినట్లు భావిస్తున్నారన్న విషయం నాకు తెలుసు. కాని వారిలో అనేకులు వాస్తవముగా ఆచరించడం లేదని ఎంతో ఆవేధనతో తెలుపవలసి వస్తుంది. తన సోదరుని హక్కును హరించువాడు, నమ్మక ద్రోహం చేయువాడు, ఇతర చెడుల నుండి దూరముండని వాడు ఇలాంటి వారందరు దైవ ఏకత్వంనకు కట్టుబడి ఉన్నారని నేను ఖచ్చితముగా చెప్పలేను. దేవుడు ఒక్కడే అని విశ్వసించుటకు మరొ నిబంధన ఏమిటనగా, అతని ప్రాణకోటి హక్కులను హరించకూడదు. తన సోదరుని హక్కును హరించు వాడు, ఇతరులకు నమ్మక ద్రోహం #µ ãÍy &Ï **లా ఇలాహ ఇల్లల్లాహు** ను అనుసరించలేడు. ఎందుకనగా ఇదొక గొప్ప వరం. దీనిని మానవుడు విశ్వసించినచో తనకే తెలియని ఒక అద్భుత మార్పు అతనిలో కల్గును. ఫలితముగా అతనిలో అసూయ, ఈర్ష్య, కపటం, కుట్ర వంటివి విగ్రహాలు ఉండవు. పైగా వారు దేవుని అనుగ్రహం పొందు వారగుదురు. అతనిలో గల గర్వము, స్వార్థం, కపటం, కుట్ర, శత్రుత్వం, అసూయ, లోభితనం, ధాంబికత్వం వంటి విగ్రహాలన్నింటిని దూరం చేసుకున్నప్పుడే అతనిలో మార్పు, స్వచ్ఛమైన భక్తి కల్గును. " అనగా స్వచ్ఛమైన భక్తుడిగా మార్పు పొందదలచినచో గర్వమును వదిలి వేయాలి, సార్ధంను వదిలి వేయాలి, కపటమును, మోసమును వదిలి వేయాలి, కుట్రలు, కుతంత్రాలు, శత్రుత్వంను పూర్తిగా వీడాలి, ఎవరైన క్షమాపణలు కోరినచో వారిని క్షమించి వేయాలి, సయోధ్యను కుదుర్చుకొనుటకు సిద్ధముగా ఉండాలి. హృదయాలలో కల్మషం ఉండకూడదు. శత్రుత్వంనకు చోటు ఉండకూడదు, అదే విధముగా లోభితనంను, ధాంబికత్వంను పైర్తిగా వదిలి వేయాలి, చేసిన వాగ్దానాలకు భంగం కల్గించ కూడదు. ఒక రకముగా చెప్పదలచినచో వీటన్నింటికి దూరము ఉన్నప్పుడే స్వచ్ఛమైన భక్తుడు కాగలడు. అప్పుడే లా ఇలాహ ఇల్లల్లాహు యొక్క వాస్తవికతను అర్థం చేసుకోగలడు. మరల ఇట్లనిరి: " ఈ విగ్రహాలు అతనిలో ఉన్నంత వరకు అతడు ఏ విధముగా **లా ఇలాహ ఇల్లల్లాహును** విశ్వసించుటలో సత్యవంతుడు అనబడును. ఎందుకనగా అతని నమ్మకంలో స్థిరత్వం లేదు. " కావున కేవలం నోటితో లా ఇలాహ ఇల్లల్లాహు అని ఉచ్చరించడం వలన ఎలాంటి ప్రయోజనం చేకూరదు. కొద్ది క్షణాలలోనే లా ఇలామ ఇల్లల్లాహు ఉచ్చరించి మరి కొద్ది క్షణాలలోనే ఆవేశమును, కోపంను, వ్యతిరేకుంచుటను తన ఆరాధ్య దైవముగా మలుచుకుంటాడు.

(మల్ఫూజాత్ సంపుటి 9, పుట 105-107)

సారంశమేమనగా దైవానుగ్రహము లేనిదే మానవునిలో గల తుచ్ఛ వాంచల కీటకము అంతరించిపోదు. దైవానుగ్రహము లేనిదే మానవునికి స్వచ్ఛమైన దైవారాధన లభించదు. కేవలం నోటితో లా ఇలాహ ఇల్లల్లాహు పఠించినంత మాత్రమునే ఒక వ్యక్తి దైవదాసుడు కాలేడు. దైవదాసుడు కావడం కొరకు అల్లాహ్ తాలానే సర్వశక్తులకు అధిపతి అని తప్పక విశ్వసించాలి. అతడే ఆరాధనకు అర్హుడని భావించాలి. కావున ఏ వ్యక్తి అయితే అల్లాహ్ సర్వశక్తులకు అధిపతి అని, ఆరాధనకు అతడొక్కడే అర్హుడని భావించునో అట్టి వ్యక్తి ప్రాపంచిక సాకులతో, కల్లబొల్లి మాటలతో, వివిధ రకాలుగా ఇతరుల హక్కులను హరించాలని చూడడు. అందుకే తన సోదరుని హక్కును చెల్లించని వాడు, సయోధ్యతను కుదుర్చుకొనుటకు ముందుకు రాని వాడు, శత్రుత్వంలను అంతం చేసుకొనని వాడు అతడు దైవారాధనపై విశ్వాసాన్ని కల్గి ఉండలేడు. వారు తెల్పిన అంశంనకు ఇది సారంశము. ఈ ఆంతర్యమును అర్థం చేసుకున్నచో మనలో ప్రతి ఒక్కరు సయోధ్యను కుదుర్చుకొనుటకు ముందుకు వచ్చెదరు. ఇతరుల హక్కులను చెల్లించుటకు సిద్ధముగా ఉందురు. కావున మనలో ప్రతి ఒక్కరు ఈ విషయమును అర్థం చేసుకొంటు తమ తమ స్థితులను పరిక్షించుకోవలసి ఉన్నది. అలా కానిచో విచారించదగిన విషయమగును. నోటి ద్వారా దైవారాధనను స్వీకరించుట, ఆచరణాత్మకముగా అందుకు భిన్నముగా వ్యవహరించుట అనబడును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ పుస్తకం ఇస్లాం తత్వజ్ఞానంలో చెడును వదిలించుటకు కొన్ని విధానాలను తెల్పిరి. అందులో ఒక విధముగా ఏమనగా : " ఇతరులపై దౌర్జన్యం చేస్తూ వారిని శారీరకముగా హింసించ కూడదు. అహింసాత్మకముగా మారడం, సయోధ్యతతో కూడిన జీవితంను జీవించడం. మొత్తానికి సయోధ్యత కుదుర్చుకొను లక్షణము శ్రేష్టమైన లక్షణము అనబడును. మానవ జాతికి ఈ లక్షణం ఎంతో అవసరం. ఈ లక్షణము ఆధారముగానే పిల్లలలో స్వాభావిక ఎదుగుదల కొనసాగుతుంది. అనగా వారిలో బాల్యం నుండే ఈ లక్షణం ప్రేమానురాగాలుగా అంచలంచెలుగా ఎదుగుతుంది. కావున మానవుడు కేవలం స్వభావ రీత్య అనగా వివేక రహిత స్థితిలో సయోధ్యత విధానమును అర్థం చేసుకోలేడు. అదే విధముగా యుద్ధ నేర్పులను అర్థం చేసుకోలేడు. ఆ సమయంలో కేవలం వారిలో అలవాటు ప్రకారం సంది చేసుకొను గుణం అలవర్చుకొంటుంది. ఆ అలవాటు సంది కుదుర్చుకొను స్వభావంనకు ఒక తొలి మెట్టు అనబడును. కాని అది ఆలోచన రీత్య, వివేకముగా, ప్రణాళిక బద్ధముగా ఏర్పనడ నందున అది లక్షణముగా పరిగణించ బడదు. మానవుడు ప్రణాళిక బద్ధముగా, తనను అహింసా వాధిగా తీర్చి దిద్దుకొని సంది ఏర్పర్చుకొనుటకు సమయాను కూలముగా ప్రయత్నించినప్పుడు అది లక్షణముగా భావించబడును. అసందర్భాలలో ప్రయత్నించ కూడదు. ఈ విషయమును గూర్చి అల్లాహ్ తాలా ఈ విధముగా బోధించెను: **వ అస్లిహు జాత బైనకుం** (అన్ఫాల్:2) అనగా

పరస్పరం సంది కుదుర్చుకొనుము. **వస్సులుహు ఖైరున్** (అన్నిసా: 129) అనగా అన్ని వేళల సంది ప్రయోజనకరమే. **వ ఇన్ జనహు లిస్సిల్మి ఫజ్‌నహ్ లహా** ( అన్ఫాల్ 62) అనగా ఒకవేళ వారు సంది కొరకు సిద్ధముగా ఉన్నచో, నీవు కూడ సందికి సిద్ధముకమ్ము. ఒకవేళ శత్రువు సందిని కోరుచున్నచో, ప్రత్యర్ధి సందిని కొరుచున్నచో నీవు కూడ సందిని కుదుర్చుకొనుము. **వ ఇబా దుర్రహ్మా నిల్లజీన యమ్‌షూన అలల్ అర్జి హునన్** ( అల్ ఫుర్ఖాన్ :64) అనగా దేవుని దాసులు నేలపై వినయంతో, వినమ్రతతో నడుచుదురు. **వ ఇజా మర్రు బి లఘ్వి మర్రు కిరామా** (ఫుర్ఖాన్ :73) అనగా వారు చెడు ప్రాంతాల నుండి వెళ్ళుచున్నప్పుడు హుందాతనంతో వెళ్ళుదురు. మరల ఇట్లు తెలుపెను. **ఇద్‌ఫహు బిల్లతి హియ అహసను ఫిఇజల్లజి బైనక వ బైనహు అదావతున్ కఅన్నహు వలియ్యున్ హమీమ్** ( హామీం సజ్దా: 35). శ్రేష్టమైన పద్ధతితో దూరం చేయుము. ఈ ఉన్నత విధానమును అనుసరించినచో నీకు, నీ ప్రత్యర్ధి మధ్యలో గల వైరుధ్యం తొలిగిపోయి మీరు మిత్రులగుదురు. మరల వారిట్లు తెల్పిరి: “ పరస్పరం సంది కుదుర్చుకొనుడు. సంది కుదుర్చుకొనుటలోనే ప్రయోజనం గలదు. మీ ప్రత్యర్థులు సంది చేసుకొనుటకు ముందుకు వచ్చినచో మీరు కూడ సంది చేసుకొనుటకు ముందుకు రమ్ము. స్వచ్ఛమైన దైవదాసులు సమైఖ్యతతో ప్రపంచములో జీవించెదరు. ఒకవేళ ఎవరితోనైన తగువులాడు విషయము వచ్చినచో వారు బుద్ధిమంతుల వలే అక్కడి నుండి వెళ్లిపోవుదురు. చిన్న చిన్న విషయాలకే తగువులాడుకోరు. అనగా ఎప్పటి వరకైతే ఏదేని భారి స్థాయిలో నష్టము జరుగబోతుందని గ్రహించనంత వరకు వారు ఎలాంటి తగాదలకు పాల్పడరు. సమయాను కూలముగా సంది చేసుకొనుట అనగా చిన్న చిన్న విషయాలకు, చెప్పుడు మాటలకు తొందర పడకుండా ఉ ఒడడం. వాటిని చూసి చూడనట్లుగా వదిలి వేయడం. పైన పేర్కొనబడిన సూక్తిలో **లఘూ** అనే పదమును వాడడం జరిగింది. అరబి భాషలో **లఘూ** అనే పదానికి అర్థం వాస్తవముగా ఎలాంటి నష్టము, కష్టము కల్గించని విధముగా అల్లరి చేయడం, అనవసరమైన విషయాలు మాట్లాడడం. కావున ఇలాంటి అనవసర విషయాలను పటించుకోక పోవడము, హుందా తనంను వ్యవహరించడం సందికి నిదర్శనం. ఒకవేళ ఎవరైనా కావాలని తన చేష్టలతో నిన్ను బాధిస్తున్నచో వారితో నీవు సమైఖ్యతతో వ్యవహరించినచో శత్రువు కూడ నీకు మిత్రువగును.

(ఇస్లాం తత్వజ్ఞానం, రూహాని ఖజాయిన్ సంపుటి 10, పుట 348-349)

మరొక చోట వారు అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి: “ ఈ జమాఅత్‌ను ఏర్పాటు చేయుటలో గల ముఖ్యోద్దేశము ఏమిటనగా నాలుక ద్వారా, చెవుల ద్వారా, కన్నుల ద్వారా మొత్తానికి ప్రతి అవయవము ద్వారా నిష్టాపరత బహిర్గతము కావలెను. నిష్టాపరతతో కూడిన తేజస్సు ఆ అవయవాల లోపల, బయట ప్రకాశించాలి. ఉత్తమ లక్షణాలకు ఆదర్శకులుగా నిలువాలి. అనవసరముగా కోపగించుకోవడం, ద్వేషించుకోవడం వంటివి ఉండకూడదు. జమాఅత్ సభ్యులలో నేటికి ఆవేశం కట్టలు తెంచుకొని రావడంను నేను చూస్తున్నాను. చిన్న చిన్న విషయాలకే అసూయా, ఈర్ష్య చెందుతుంటారు. పరస్పరం తగువులాడు కొంటారు. ఇలాంటి వారికి జమాఅత్‌తో ఎలాంటి సంబంధము ఉండదు. ఒకవేళ ఎవరైన దూషించినచో రెండవ వ్యక్తి సమాధానం ఇవ్వకుండా మౌనం వహించినచో ఏమౌతుందో నాకు ఇంత వరకు అర్థం కాలేదు. ప్రతి సమాజపు సంస్కరణ ముందుగా ప్రవర్తనల పరివర్తనంతోనే ప్రారంభమవుతుంది. ప్రారంభములో ఎంతో ఏర్పుతో శిక్షణ పొందాలి. అన్నింటికన్న శ్రేష్టమైన మార్గము ఏమిటనగా ఎవరైన దూషించినచో వారి కోసం ఆవేదన భరితముగా ఓ అల్లాహ్ ! అతనిని సంస్కరించుమని దుఆ చేయాలి. మనస్సులో ఎలాంటి కల్మషంను ఏర్పర్చుకోకూడదు. ప్రపంచీకుల చట్టం ఉన్నట్లుగానే దేవునికి కూడ ఒక చట్టం గలదు. ప్రపంచీకులు తమ చట్టాన్ని వదలనప్పుడు దేవుడు తన చట్టాన్ని ఎలా వదిలి వేయును. మీలో మార్పు కల్గనంత వరకు అతని దృష్టిలో మీకు ఏమాత్రం విలువ లేదు. సహనం, ఓర్పు, క్షమా గుణం వంటి ఉత్తమ లక్షణాలను వీడి కౄరత్వంను అలవర్చుకోవడంను అల్లాహ్ తాలా ఏ మాత్రం ఇష్టపడదు. ఒకవేళ నీవు ఆ ఉత్తమ లక్షణాలలో ఏవేని కొన్నింటిలోనైన ప్రగతి సాధించినచో నీకు త్వరగా దేవుడు లభించును. ”

(మల్ఫూజాత్ సంపుటి 7, పుట 127-128)

దేవున్ని సంతోష పర్చుటకు మరియు అతని దైవత్వంను తమ హృదయాలలో నిలుపుకొను లక్ష్యముతోనే మనము వారి సమాజంలో చేరువలెను. అందుకు వారు ముందుగానే తెల్పినట్లుగా దేవుని దాసులతో ముడిబడి ఉన్న హక్కులను, ఇతరుల హక్కులను నెరవేర్చవలసి ఉండును.

మరల వారు ఒక సందర్భమున హితబోద చేస్తూ ఇట్లు తెల్పిరి: “ ఒకవేళ నాతో అనుబందమును ఏర్పర్చుకోదలచినచో, నా సైన్యంలో చేరదలచినచో ఉత్తమ లక్షణములను అలవర్చుకోవలసి ఉండును. ఉపద్రవము, ఉత్పాతము వంటి వాటి నుండి దూరముండవలెను.” మరల వారు తమను అనుసరించు వారిని ఉద్దేశించి ఇట్లు తెల్పిరి:“ వారు తమ హృదయాలను పరిశుభ్ర పరుచుకోవలెను. తమలో గల కరుణ స్వభావమును పెంచుకోవలెను. కష్టాలలో ఉన్న వారి పట్ల సానూభూతి చూపవలెను. ప్రపంచములో సమైఖ్యతతో ఉండవలెను. ఫలితముగా వారి ధర్మము అభివృద్ధి చెందును. ”

( గవర్నమెంట్ అంగ్రేజి అవుర్ జిహాద్, రూహాని ఖజాయిన్ సంపుటి 17, పుట 15)

ఇస్లాం వ్యాపించును, ప్రచార మార్గములు తెరుచుకొనును. మరల వారిట్లనిరి: “ అందుకే మేల్కొనుము, ప్రాయశ్చిత్తం చెందుము. తమ ప్రభువును సత్కార్యములతో సంతృప్తి పర్చుము.”

(లేక్చర్ లాహోర్, రూహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 174).

దుస్తువులను శుభ్రము చేసుకున్న ఉదాహరణ మన ముందు ఉన్నట్లుగా మీ మనసులను కూడ శుభ్రము చేసుకొనుడు. మనము వారి బోధనలను అనుసరిస్తూ ప్రజల పట్ల సానుభూతిని చూపు భాగ్యమును అల్లాహ్ తాలా మనకు కల్గించు గాకా!. సందిని కుదుర్చుకొను వారలముగా చేయును గాకా!, దైవారాధన యొక్క వాస్తవికతను అర్థము చేసుకొను భాగ్యమును కల్పించుగాకా!, సమాజంలో ప్రేమాను రాగాలను వ్యాపింపజేయు వారలమగుదుము గాకా!, ప్రాపంచిక కోరికలు మనపై ఆధిక్యతను చూపకుండు గాకా!, ఎల్లప్పు దేవుని అన్వేషణలో ఉండు వారమగుదుము గాకా!, ఇదే మన ప్రథమ కర్తవ్యమగును కాగా! ( ఆమీన్)

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
Love for All Hatred for None
9949356387
9949146660
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

SEELIN® TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

సయ్యదిన హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ రాబేహ్ రహ్మహుల్లాహు తాలా 1998,మే3న బెల్జియం దేశపు వార్షిక బహిరంగ సమావేశంలో తమ ప్రసంగములో ఇలా తెల్పిరి:మరోమారు ఆదేశించునది ఏమనగా స్వయంగా నా ప్రసంగమును ఆలకించండి. అల్లాహ్ తాలా ఎవరికైతే స్థోమతను కల్పించాడో వారు తప్పక డిష్ ఆంటిన ఏర్పాటు చేసుకొనగలరు. మరియు ఏచోట నుండి ప్రసారమైనను స్వయముగా ఆ ప్రసంగమును వినండి. దాని వలన మీ హృదయంలో స్వచ్ఛమైన మార్పు ఏర్పడుతుంది. వాస్తవము ఏమనగా: చాలా మంది ధర్మపండితులు మనోఉల్లాసం కల్గించే ఉపన్యాసములు ఎన్నిచేసినను అహ్మదీయుల చెవులు మాత్రం నాఉపన్యాసం వినుటకే అలవాటు పడినవి. ఏవిధముగానైతే నా పిలుపును ఆచరిస్తారో, ఆవిధముగా మరే పండితుని పిలుపుపై ఆచరించడంలేదు. నావచనములు ప్రాధాన్యత కల్గినవని నేను భావించడం లేదు, కాని మీరు నా వచనములకు ప్రాధాన్యతను ఇస్తున్నారు.అందుకే మిమ్ము ఉపదేశించుచున్నాను. స్వయంగా మీరు ఆ వచనములను వినండి, చూడండి. మీలో తప్పక మార్పు కల్గుతుంది. మేము అనుభవంతో చెబుతున్నాము ఇంగ్లాండ్‌కు చెందిన చాలా కుటుంబాలు మురబ్బి గారు ప్రసంగ సారంశమును వినిపిస్తున్నాడు, ఆ ప్రసంగము మన వరకు చేరుతుంది, దానిని విన్నచో సరిపోతుంది, దానినే వినెదము అని భావించేవారు. కాని ఎప్పుడైతే వారి గృహాలలో ఆంటీన ఏర్పాటు చేసుకొని,వారందరు స్వయముగా నాప్రసంగమును వినడం ప్రారంభించారో వారిలో పుర్తిగా మార్పు కల్గినది. వారిలో చాలా మంది నేడే మేము అహ్మదియులమైనట్లుగా అనుభూతి చెందుచున్నామని నాకు ఉత్తరములు వ్రాయుచున్నారు. అమెరిక, కెనడ, ఇతర దేశాలలో నివసించే అహ్మదీయులందరి పరిస్థితులు ఇలానే గలవు. వారు ఇంతకు పూర్వము మరేదో భావించేవారు. కాని ఏవిధముగానైతే నేను శ్రమిస్తు మీకు శిక్షణ ఇచ్చుచున్నానో, అల్లాహ్ దయానుగ్రహములతో ఖురాను, హదీసుల విజ్ఞానాన్ని మీకు అందిస్తున్నానో, హజ్రత్ మసీహ్మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఉపదేశాలను ఎంచుకొని మీముందు ప్రవేశపెడుచున్నానో, ఇదంతయు నా కర్తవ్యము. నాకే అల్లాహ్ ఈ అనుగ్రహమును ప్రసాదించుచున్నాడు. ఎందుకనగా అతడు నన్ను అహ్మదీయులకు అధిపతిగా ఎంచుకొనెను. ఇది అతని బాధ్యతయే, నేను స్వయంగా ఏమి చేయలేను. అతడే నా వచనములలో ఈ ప్రభావాన్ని కల్పించినాడు, అందుకే మీరు వినుటకు,దానిపై ఆచరించుటకు సిద్దముగా నున్నారు. కావున ఒకమారు ప్రయత్నించి చూడండి.

ఒకవేళ మీలో స్వయంప్రతిపత్తిగా ప్రసంగాలు వినే అలవాటు ఆరంభమైనచో, జమాత్ చేసిన ఏర్పాట్ల వలన, లేదా స్వయంగా చేసుకొనిన ఏర్పాటు వలన గాని, ప్రతి అహ్మదీయ యువకుడు, వృద్దుడు, స్త్రీలు, పురుషులు, బాలబాలికలు అందరు కనీసం వారంలో ఒకమారు ఎం.టి.ఎ ద్వారా ప్రయోజనం పొందినచో, వారమంతయు ఎం.టి.ఎ చూడమని ఆదేశించను, కేవలం ఒకమారు ప్రయోజనం పొందినచో, వారమంతయు దాని అనుభూతి మీకు కల్గుతుంది. అందుకే ఈ ఆజ్ఞను ఒకమారు తప్పక శిరసా వహిస్తు జుమా ప్రసంగమును చూడండి, వినండి. **(బెల్జియం వార్షిక బహిరంగ సభ 3 మే 1998)**


**Fazal Homeo Clinic**

*Dr.K.Mahboob Saheb* Cell: 9849243948

M.Sc.D.H.Sc,L.L.B.

CONSULTANT HOMEOPATH

Cpecialist in the Treatment of Chronic Diseases,

Kidney Stones, Fits, Mental Diseases.

20-2-624/K, Maruthi Nagar, Korlagunta, TIRUPATI


**ఈవిందును డిష్‌లో టీవిపై ఆస్వాదించుము.**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంకు ఏనాటినుండో ఒక అంతులేని కోరిక ఉండేది. అది ఏమనగా వారి గృహములకు నలు దిక్కుల అహ్మదియుల గృహములు ఉండవలెను, ప్రతి గృహమునకు వారి గృహమునుండి ఒక కిటికి తెరవబడియుండవలెను. ప్రతీ అహ్మదియుని సంతోషం, దు:ఖం లో పాల్గొనవలెయును.

అల్లాహ్ అసంఖ్యాక అనుగ్రహముల వలన వారి కోరికను నెరవేర్చుతు మనకు ఎం.టి.ఎ లాంటి గొప్ప అద్భుతమైన ఆధ్యాత్మిక విందు భాగ్యము ప్రసాధించెను. ఆ అకాశపు బహుమానమును గౌరవిస్తు, దాని ద్వారా సరియైన ప్రయోజనాన్ని పొందవలసిన బాధ్యత మనందరిపైన కలదు.ప్రతి గృహములో ఏం.టి.ఎ ఏర్పాటు చేసుకున్నప్పుడు మరియు ఆ గృహములో నివసించే వారందరు దాని నుండి ప్రయోజనం పొందుచున్నప్పుడు మాత్రవే ఇది సాధ్యమవుతుంది.అప్పుడే మనకు మన వంశంనకు క్రమశిక్షణ లభించును. ప్రత్యేకించి ఖలీఫా గారి కార్యక్రమములు, ప్రత్యక్షప్రసారాలు, జు:మా ప్రసంగములు మొ॥నవి మనకు, మనపిల్లలకు జీవనాధారములు.

## ప్రత్యేక ప్రార్థనల విజ్ఞాపణ

అసత్య కేసులలో చిక్కింపబడి సంవత్సరముల కొలది ఖైదీలుగా పాకిస్తాన్ జైళ్ళలో ఉన్న మన పీడిత అహ్మదీయులందరిని అల్లాహ్ తాలా తన అనుగ్రహముతో గౌరవప్రదంగా విడుదల చేసి వారందరికి తన కరుణ, కటాక్షములతో రక్షణ కల్పించుచు వారికి తారస పడే దుష్టముల నుండి రక్షించు గాక ! ఆమీన్

జమాఅత్ సభ్యులందరు ఇందు కొరకు ప్రత్యేక దుఆలు చేయగలరు,

***"అల్లాహుమ్మ ఇన్నా నజ్అలుక ఫీ నుహూరిహిం వనవూజుబిక మిన్ షురూరిహిం"***

**హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము**

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ. لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ. ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ.

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖా:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**"అల్లాహ్ ప్రమాణము"**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027

**ఓ జనులారా! మీరు మీ స్వచ్ఛమైన దైవాన్ని, మీ అసలైన సృష్టికర్తను, మీ నిజమైన ఆరాధకున్ని గుర్తించి, అతనినే ప్రేమిస్తు, అతనికి విధేయులై ఉండుట కొరకే సృష్టించబడ్డారు.**

ధర్మము అనగా నేమి? మన అల్లాహ్ చిట్టచివరి ఆశయం ఏమిటి? ఏ మార్గముల ద్వారా, ఏ విధానాల ద్వారా ఆ ఆశయాలను సాదించు కోగలము. అనే విషయాల గూర్చి పరిజ్ఞానము లేనివారు కొందరు కేవలం సంస్థలను స్థాపించడం, పాఠశాలలను నెలకొల్పడమే ధార్మిక అభివృద్ధికి తోడ్పడుతుంటాయని అంటుంటారు. అందులకే మనోవాంఛలను అంతము చేస్తూ, ముక్తిని ప్రసాదించు సెలయేరు వరకు చేరవేయుటకు అనువైన సత్సంబంధాన్ని, నిజాయితి, నమ్మకముతో, అల్లాహ్‌తో ఏర్పరచుకోవడమే ఈ జీవితపు (ధర్మపు) అసలైన ముఖ్యోద్దేశమని వారు గ్రహించాలి. కేవలం మానవుల అలంకరణ, ప్రయత్నముల వలన విశ్వాసపూరితమైన ఆ ద్వారములు తెరువబడవు. అంతేగాక మానవుడు సిద్ధించుకున్న తత్త్వము కూడ ఈ క్రమములో ఎలాంటి ప్రయోజనాన్ని చేకూర్చలేదు. అందులకే అంధకార సమయంలో తన ప్రత్యేకమైన దాసుల ద్వారా అల్లాహ్ తాలా ఆ కాంతిని నిరంతరము ఆకాశము నుండి అవతరింప చేస్తుంటాడు. వాస్తవమునకు ఎవరైతే దైవము నుండి అవతరించబడుతారో వారే దైవముతో సత్సంబంధాన్ని నెలకొల్పుతారు. కావున సందేహాస్పదములో చిక్కుకొని, మనోవాంచలకు బానిసలై అంధాకార కూపంలో నక్కిన ఓ జనులారా! కేవలం ఇస్లాం నామము, ఇస్లాం ఆచారములపై గర్వించకుము. నేటి కాలంలో మీ స్వేచ్ఛాయుతమైన సౌఖ్యము, మీ వర్తమాన సంక్షేమము మరియు మీ జీవిత ఆశయము మీరు కొనసాగిస్తున్న ఈ సంస్థల స్థాపనలలో, పాఠశాలల ఆవిష్కరణల లో లేవని గ్రహించండి. ఈ ప్రయత్నముల వలన ఆరంభములో లాభము చేకూర్చినను, ప్రగతికి ప్రథమ సోపానమైనట్లు కన్పించినను, ఆశయ సాధనకు చాలా దూరంలో నున్నవి. అయినప్పటికి ఈ ప్రయత్నముల వలన మీ మేథస్సులో చురుకుతనం పెరుగవచ్చును. శరీరంలో ఉత్సాహం కలుగచ్చును, పదునైన ఆలోచనలు పరుగెత్తవచ్చును. మరియు పసలేని సంభాషణలకు అలవాటు పడవచ్చును. లేదా పండితుడు, విద్యావంతుడు అని బిరుదు పొందవచ్చును. అంతేగాకా చాలా కాలం విద్యను అభ్యసించడం వలన కొంత మేరకు ఆశయ సాధనలో సహాయకుడు కావచ్చును. కాని ఏ విధముగానైతే సామెత చెప్పుకున్నట్లు ఇరాక్ నుండి ఔషధము తెచ్చేవరకు రోగి మరణించినట్లుగా స్థితి యుండును. అందుకే మేల్కొనుము. వివేకము ప్రదర్శింపుము, తడబడకుము, భక్తిహీనత అవిశ్వాసముతో మీరు పరలోకమునకు ప్రయాణించకుము. అల్లాహ్ తప్పించు గాకా! నామ మాత్రపు విద్యాభ్యాసములపైన పరలోక సౌఖ్యములు అసాధ్యమని ఖచ్చితముగా విశ్వసించండి. అంతేగాకా సందేహాస్పదమైన మలినాలను శుభ్రపరుచుటకు ఆకాశ కాంతి తప్పక వెల్గొందవలెను. తద్వారా అత్యాశను చల్లార్చి, అల్లాహ్ యొక్క స్వచ్ఛమైన ప్రేమానురాగాలను, సత్యమైన విధేయత వైపునకు గైకొని పోవును. ఒక వేళ నిన్ను నీవు ప్రశ్నించుకున్నట్లయితే ఒక్క క్షణంలోనే ఆధ్యాత్మిక మార్పుకు కారణమగు నిజమైన సంతృప్తి, నిజమైన ప్రశాంతత, నేటి వరకు మీరు పొందలేదనే సమాధానం మీకు లభించును. అన్నింటిని మించిన విచారకరమైన విషయం ఏమిటంటే మీరు అనవసరపు విషయాలను, పరిపూర్ణము గాని విద్యను వ్యాపింపజేయుటకు ఎంత శ్రద్ధను కనబర్చుతున్నారో అందులో కనీసం పదవ వంతైన దైవ పరంపర విద్య వైపు కనబర్చలేదు. మొదటగా మీరు చేయుచున్న పనులు అధర్మానికి సంభందించినవి. ఒక వేళ ధర్మసమ్మితమైనవే అయినచో అవి కూడ చాలా సాధారణమైనవి. మరియు నిజమైన ఆశయానికి చాలా దూరంలో నున్న పనుల కొరకు మీ జీవితమును వెచ్చించుచుంటిరి. మీలో జ్ఞానం, వివేకం ఉన్నచో అవి మీ లక్ష్య సాధనకు తోడ్పడుచున్నచో మీరు లక్ష్యము సాధించువరకు విశ్రాంతి గొనకుము. ఓ జనలారా! మీరు మీ స్వచ్ఛమైన దైవాన్ని, మీ అసలైన సృష్టి కర్తను, మీ నిజమైన ఆరాధకున్ని గుర్తించి, అతనినే ప్రేమించుచు, అతనికి విధేయులై యుండుట కొరకే సృష్టించబడ్డారు.

అందువలన ఎప్పటివరకైతే మీ సృష్టి ముఖ్యోద్దేశమును మీలో పరిపూర్ణముగా అంతర్లీనము చేసుకొని ప్రదర్శింపజూపరో, అప్పటి వరకు మీరు మీముక్తి మార్గమునకు చాలా దూరంలో యున్నట్లు గ్రహించండి. ఒకవేళ మీరు ఆత్మవిమర్శన చేసుకున్నట్లయితే అనుక్షణం అల్లాహ్ ఆరాధనకు బదులు మీ హృదయంలో గల ఒక బహురూపి ప్రపంచ విగ్రహం ముందు ప్రతిక్షణం వెయ్యి సాష్టాంగములు చేయుచున్నారని. అంతేగాకా మిమ్ములను మీరు ప్రపంచ సాధనలోనే మరో వైపు దృష్టి మరల్చలేనంతగా మీ సమయం నంతయు కేంద్రీకరించుకొన్నారని, చివరికి ఈ పర్యావసానపు అంతము ఎలా ఉండుననే అవగాహన కూడ లేకుండిరని. మీ అంతర్గత జీవితముకు మీరే సాక్షులగుదురు. మీలో న్యాయబద్దత ఎక్కడుంది?. మీలో మాట కొల్పుతనం ఎక్కడుంది? పవిత్ర ఖుర్‌ఆన్ ఆహ్వానించుచున్న ఆ సరళత్వము, ఆ నిజాయితి, ఆ దైవభీతి, ఆ వినయములు మీలో ఎక్కడున్నాయి? మనకంటు ఒక దైవం ఉన్నాడని కనీసం పొరపాటున కూడ మీకు గుర్తుకు రాదు కదా! కనీసం అతనికై నెరవేర్చవలసిన బాధ్యతలు మనపై ఏమి ఉన్నాయి అనే ఆలోచన కూడ మీ మదిలో ఒక్కసారి కూడ కలుగదు కదా! సత్యమేమిటంటే ఆ సత్యస్వరూపుడితో ఏ అనుబంధాన్ని, ఎటువంటి సంబంధాన్ని, ఏ సాన్నిహిత్యాన్ని కొనసాగించలేదు. అందులకే కనీసం అతని నామస్మరణం చేయుట కూడ మీకు కష్టతరమగుచున్నది. మీలో విశ్వాసపు సుగుణాలు లేవని అతడు మీకు తెలియజేసినప్పటికినీ, అల్లాహ్ సృష్టి ధర్మము మిమ్ములను సిగ్గుపడునట్లు చేసినప్పటికిని, మీరు అలా ఏమియు లేదంటూ, అతి తెలివిని ప్రదర్శించుచు, వితండ వాదములు చేయుచున్నారు. ఒక వేళ మీ ప్రాపంచిక సాధన చింతనలో, ఆలోచనలలో అత్యధిక తెలివితేటలను వినియోగించుచు, గాంభీర్యమును ప్రదర్శించినప్పటికిని మీ సామర్థ్యము, మీ సూక్ష్మజ్ఞానము, మీ దూరదృష్టి, కేవలం ప్రపంచ అంచుల వరకే వ్యాపించి ఉండును. అంతేగాకా మీ ఆత్మలను సృష్టించి, వాటి చిరకాలపు నిలయం కొరకు ఏర్పాటు చేయబడిన ఆ పరలోకపు ఒక మూలను కూడ మీ తెలివి తేటల ద్వారా కనుగొనలేరు. ఏ విధముగానైతే ఒక వ్యక్తి చిరకాలము నిల్చు సామాగ్రిపై సంతృప్తిగా ఉండునో, అదే విధముగా మీరు కూడ ప్రాపంచిక జీవితమును గూర్చి అంతే సంతృప్తిగా ఉన్నారు. ఎల్లకాలములందు సత్యసంతృప్తిని కల్గించే ఆ పరలోక ఆనందములు మీకు మీ జీవితములో ఒక్కసారైన కుడా గుర్తుకు రావు కదా! ఎంతటి దురదృష్టము! అత్యంత ఘనతగల ప్రత్యేక విషయమును గూర్చి తెలుసుకొనుటలోనే మీరు పూర్తి అలసత్వంలో కన్నులు మూసుకొని యుండి ఈ విషయమును వదిలివేసితిరి. కాని వదిలి వేయవలసిన విషయంలో మాత్రం రేయింబవళ్ళు పరుగులు తీయుచుంటిరి. ఒక్క క్షణంలోనే మీ జీవితము, మీకోరికలన్నింటిని పరిసమాప్తం చేయు సమయం తప్పక వచ్చునని తెలిసి, అవగాహన కల్గియు, ప్రపంచ సాధనకే మీ సమయమునంతయు కేటాయిస్తుండడం ఎంతటి విచిత్రం! దౌర్భాగ్యం! ఆ ప్రపంచ సాధన కూడ శాస్త్రీయముగా కాకుండ అశాస్త్రీయ పద్ధతులలో అబద్ధము, మోసము, మెదలైన వాటి నుండి మొదల్కొని హత్యల వరకును మీరు వాటిని శాస్త్రీయమైనవిగా (హలాలుగా) మల్చుకొంటిరి. అదియే కాక మీలో అంతర్లీనమైన, ఈ సిగ్గుమాలిన నేరాల వలన దైవకాంతిని మరియు దైవ పరంపరల అవసరమే లేదని వాటిపై శత్రుత్వమును పెంచుకొని ప్రగల్భాలు పలుకుచుంటిరి. మీరు దైవ పరంపరను సాధరణమైనదిగా, తేలికైనదిగా పరిగణించు చుంటిరి. ఆ దైవ పరంపరను గూర్చి సంభాషించుటలో మీ నాలుకలు అయిష్టతతో, చాలా అహంకారముతో, చీదరించు కొంటు, దూషణలు పలుకుచుండెను. అదియే కాక ఈ పరంపర అల్లాహ్ నుండి లభించినదని మేము ఎలా విశ్వసించవలెనని పదే పదే మీరు ప్రశ్నించుచుంటిరి. అందుకు సమాధానం ఏమనగా ఒక వృక్షము దాని ఫలములతో గుర్తించబడును. కావున నేను నా ఈ సందేశమును మీకు తెలియపరిచితిని. దీనిని స్వీకరించుట, తిరస్కరించుట, పదిలపర్చుకొనుట లేదా మరచిపోవుట అన్నియు మీ ఆధీనములోనే యున్నవి.

( ఫతహ్ ఇస్లాం పుట; 41-44)







( 12 వ పేజి తరువాత చదువుము)

పూర్తిగా 27 సంవత్సరములు జీవించి యుండిరి. ఈ జీవిత కాలంలో అల్లాహ్ తాలా లెక్కించలేనన్ని నిదర్శనాలను ప్రదర్శించి వారి (అ)కి తోడుగా నిల్చిరి.

ఒకవేళ ఒక వ్యక్తి అల్లాహ్‌పై నిందలు వేస్తూ, వినాశనం నుండి కాపాడబడుతు ఇంత కాలం జీవించి యుంటు దేవుని సహాయ సహకారములను పొందినచో నవూజ్ బిల్లాహ్ **"వలౌ తకవ్వల...."** అనేసూక్తిలో పేర్కొనబడిన ప్రామాణికము అసత్యమైనదా?. అంతేగాకా హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రవక్తుత్వపు వాగ్దానం కూడ అర్ధం లేనిదేనా?.

ఒకవేళ అది సత్యము కానిచో, ఈ ప్రమాణికపు ఆధారముగానే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ దైవవాణులను ప్రచురించిన పిదప కూడ అంత కాలం వినాశనమునకు గురి కాకుండా జీవించి యుండడం, వారు దైవం నుండి అవతరించిన వారేనని నిరూపితమవుతుంది.

**ఒకవేళ ఇది మానవ కార్యమే అయినచో ఓ తుచ్ఛుడా!**

**ఇట్టి అసత్యుడి కొరకు దైవమే చాలుగా!!**

**ఇలాంటి అసత్యులు భూమి పై ఉన్నచో వారిని తీసుకురమ్ము ఓ ప్రజలారా !**

**నాకు చేకూరినట్లుగా మరెవరికైన వదే వదే అతని సహకారములు చేకూరినచో!!.**

(1). వారు(అ) తమ దైవవాణులను ప్రచురించునప్పుడు ప్రపంచములో వారిని గూర్చి ఏ ఒక్కరికి కూడ తెలియదు. కాని వ్యతిరేకులు వ్యతిరేకించినను వారి గౌరవ మర్యాదలు, పేరు ప్రతిష్టలు ఎంతగా ప్రత్యేకతను సంతరించు కున్నాయనగా, చివరికి వారి స్థాయిని చూసి శత్రువులు కూడ వారిని పొగడకుండా ఉండలేక పోయిరి. ప్రపంచపు మారు మూల సుదూర ప్రాంతాల వరకు వారి (అ) కీర్తి ప్రతిష్టలు వ్యాపించినవి. వారి కోసం, వారి సమాజ శ్రేయస్సు కోసం తమ ప్రాణాలను కూడ త్యాగము చేయుటకు సిద్ధపడు అభిమానులను అల్లాహ్ తాలా వారికి ప్రసాదించెను.

(3) వారి(అ) ని ప్రజలు హతమార్చటకు కూడ వెనుకాడలేదు. అసత్య వాజ్యములు వారిపై మోపి న్యాయస్థానాలకు వారిని పిలిపించిరి. ఈ దుష్కార్యము కొరకు ముసల్మానులు, హిందువులు, క్రైస్తవులు మరియు ఇతర ధర్మలకు చెందిన వారు అందరు ఏకమై మూస (అ) యొక్క మసీహ్‌ని సిలువపైకి ఎక్కించినట్లు ఈ ముహమ్మదియ్య మసీహ్‌ను కూడ సిలువపైకి ఎక్కించుటకు ప్రయత్నించిరి. కాని ప్రతి సారి ముహమ్మదియ్య మసీహ్‌యే విజయమును సాధించుచూ వచ్చిరి. అన్ని క్లిష్ట పరిస్థితులలో వారు క్షేమముగా బయటపడిరి. ప్రతి రోజు దేవుని సహాయ సహకారములు అధికమవసాగెను.

(4) వారు (అ) ఇస్లాం వ్యాప్తి కోసం, ఇస్లాం పునరుద్ధరణ కోసం అవతరించబడిరి. ఈ రెండు ఘన కార్యములను పూర్తి చేయుటకు అల్లాహ్ తాలా వారి(అ)కి స్వచ్ఛమైన ఒక సమాజమును అందించెను. ఆ సమాజం ఇస్లాం వ్యాప్తి కోసం ఆర్థిక త్యాగాలు చేయుటలో ఎల్లప్పుడు ముందే ఉంటుంది. నేడు అల్లాహ్ తాలా అనుగ్రహముతో వారి (అ) అభిమానులు ప్రపంచములోని 209 దేశాలలో ఉన్నారు. సత్య స్వప్నంల ద్వారా, దైవవాణుల ద్వారా, దివ్య దృశ్యంల ద్వారా వేల మందికి వారి (అ) సత్యమును గూర్చి తెలుపబడినది. వ్యతిరేకతలు కొనసాగుచున్నా కూడ వారి (అ) అభిమానుల హృదయాలలో వారి ప్రేమ తటస్థముగానే నిలిచి యున్నది.

(5) వివిధ రకాల వ్యతిరేకతలు, వివిధ రకాల అవరోధాలు, బలహీనతలు, నిస్సహాయ స్థితిలో కూడ వారు (అ) తమ లక్ష్యమును సాధించిరి. అంతేగాకా ప్రపంచమంతయు ఇస్లాం ప్రచారంను వ్యాపింపజేయాలనే ఉత్తేజమును తమ హృదయాలలో కల్గి యున్న ఒక సమాజమును వారు (అ) ఏర్పాటు చేసిరి. గౌరవ మర్యాదల దృష్ట్యా, ఆర్థికపరంగా, కీర్తి ప్రతిష్టల దృష్ట్యా అల్లాహ్ తాలా వారికి ఎల్లప్పుడు సహాయ సహకారములు అందించుతూనే వచ్చాడు.

**వారి(అ)కి దైవ సహాయ సహకారములు, వారి (అ) శత్రువులకు అపజయాలు, వినాశకాలు:**

పవిత్ర ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు:

وَلَقَدِ اسْتُهْزِءَ بِرُسُلٍ مِّن قَبْلِكَ فَحَاقَ بِالَّذِينَ سَخِرُوا مِنْهُم مَّا كَانُوا بِهِ يَسْتَهْزِئُونَ. قُلْ سِيرُوا فِي الْأَرْضِ ثُمَّ انظُرُوا كَيْفَ كَانَ عَاقِبَةُ الْمُكَذِّبِينَ.

నీ కన్న ముందు గడిచిన ప్రవక్తలను కూడ వీరు హేళన చేస్తూ, అవమాన పర్చారు. కాని వారిలో ఎవరైతే హేళన చేసేవారో, ఎవరైతే అవమాన పర్చారో వారందరు కూడ చివరికి వాటినే అనుభవించవలసి వచ్చినది. అతని అవతారులను, ప్రవక్తలను ఎదురించినచో వారు నాశనం చేయబడుదురు. ఇతరుల కొరకు ఒక గుణపాఠంగా నిలుచుదురు. ఇది అల్లాహ్ తాలా యొక్క సాంప్రదాయము.

ఈ విషయమును గూర్చియే హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాం గారికి ఈ దైవవాణి అందినది.

انی مھین من اراد اھانتک

అనగా నిన్ను అవమానించుటకు ప్రయత్నించే వారిని నేను నాశనం చేయుదును.

ఈ సాంప్రదాయమును అనుసరించి, తన వాగ్దానము ప్రకారం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం శత్రువుల స్థితి ఎంత ఘోరముగా మారినదనగా చూసేవారి గుండెలు కదిలిపోవును, వినేవారు ఆశ్చర్యమునకు లోనగుదురు.

**అన్ని చోట్ల నీవే విజయమును ప్రసాదించితివి**

**దుష్టులను నీవే హతమార్చితివి,**

**అందరి ప్రయత్నములు విఫలమైనవి**

**ఫసుబుహానల్లజి అఖ్‌జల్ హాది**

మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ అహలే హదీస్ వర్గమునకు చెందిన నాయకుడు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి బాల్యం నుండి పరిచయం గలదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి రచన బరాహీనే అహ్మదియ్యను గూర్చి ఒక పీఠికను కూడ వ్రాయడం జరిగినది. అందులో అతను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సేవలకు సాటి లేదని కూడ కొనియాడిరి. కాని తరువాత కాలంలో వారు (అ) మసీహ్ మరియు మహ్దిగా వాగ్దానం చేయగానే అతడు వ్యతిరేకించసాగెను. చాలా కోపాన్ని ప్రదర్శించెను. అంతేగాకా తాను బరాహీనే అహ్మదియ్యను గూర్చి వ్రాసిన పీఠిక వలనే వారి (అ) హృదయములో ఇలాంటి ఆలోచనలు వచ్చి ఉండవచ్చునని ఆలోచించుకో సాగెను. పైగా తనకు తాను గొప్ప పండితుడిననే అహం కూడ పెరిగినది. ఆ ఆలోచనతోనే అతడు నేను మిర్జాగారి గౌరవమును పెంచాను. నేను అతని గౌరవమును అగౌరవముగా మార్చుదునని తల బిరుసు తనంతో మాట్లాడెను.

ఈ నిర్ణయముతోనే అతడు తన ఇంటి నుండి బయలు దేరెను. భారతదేశములోని ఒక మూల నుండి మరో మూల వరకు ప్రయాణాలను కొనసాగించెను. రెండు పదుల సంఖ్యలలోని ధార్మిక పండితుల నుండి అవిశ్వాస తీర్మాణం వ్రాయించెను. ఆ అవిశ్వాస తీర్మాణంలో కేవలం మిర్జాగారే కాకుండా వారిని నమ్మిన వారు కూడ అవిశ్వాసులే అని, వారితో మాట్లాడిన వారు కూడ అవిశ్వాసులేనని, వారిని అవిశ్వాసుడిగా భావించని వారు కూడ అవిశ్వాసులేనని తీర్మాణం కూడ వ్రాయించిరి. ఆ తీర్మాణంను భారతదేశపు అన్ని పత్రికలలో ప్రచురింపజేసెను. తాను చేసిన ఈ ప్రయత్నము వలన మిర్జాగారికి అవమానము జరుగునని తలచెను. కాని ఆ తీర్మాణం ప్రచురించిన తరువాత ఎలాంటి బాహ్య చర్యలు తీసుకోకుండానే ముహమ్మద్ ఉస్సేన్ బటాల్వి గౌరవమే క్షీణించసాగెను. చివరికి అతని చేష్టల వలన వారి వర్గీయులే వారిని వదిలించుకొనుటకు ప్రయత్నించిరి.

మౌల్వీ ముహమ్మద్ ఉస్సేన్ బటాల్వీని గూర్చి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) ఇట్లు తెల్పిరి:

"స్టేషన్‌లో తన సామాగ్రి తానే వీపుపై మరియు భుజమున వేసుకొని, చిన్న చిన్న వస్తువులను చేతిలో పట్టుకొని వెల్లుచుండగా నేను చూసాను. ప్రజలు అతనిని ప్రక్కకు నెట్టుకుంటూ ముందుకు వెళ్ళుచుండిరి. అతని గూర్చి పట్టించుకున్న వారే లేరు. ప్రజలలో వారిపై గల నమ్మకం ఎంతగా

దిగజారినదనగా, వారికి ఎవరు వంట సామాగ్రిని కూడ అరువుగా ఇచ్చుటకు సిద్ధముగా లేకుండిరి. కుటుంబ సభ్యులే వారితో సంబంధాలను తెంచుకొనిరి. అతని ఒక కుమారుడు ఇస్లాం నుండి మతభ్రష్టుడయ్యెను. మొత్తానికి అన్ని రకాల గౌరవ మర్యాదాలను పోగొట్టుకొని, అనాథగా మిగిలి చివరికి దిక్కులేని మరణంను పొంది ఇతరుల కొరకు ఒక గుణపాఠంగా మిగిలిరి.

అదే విధముగా మౌల్వీ సనాఉల్లాహ్ అమృతసరి, అహలే హదీస్ పత్రికకు చెందిన సంపాదకుడు అహలే హదీస్ వర్గములో ఒక నాయకుడిగా గుర్తింపు పొందిరి. అతడు కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను వ్యతిరేకించుటలో ఉత్సాహం ప్రదర్శించెను. అందుకు పవిత్ర ఖుర్‌ఆన్ ఆదేశాను సారముగా,

فَمَنْ حَاجَّكَ فِيهِ مِن بَعْدِ مَا جَاءَكَ مِنَ الْعِلْمِ فَقُلْ تَعَالَوْا نَدْعُ أَبْنَاءَنَا وَأَبْنَاءَكُمْ وَنِسَاءَنَا وَنِسَاءَكُمْ وَأَنفُسَنَا وَأَنفُسَكُمْ ثُمَّ نَبْتَهِلْ فَنَجْعَل لَّعْنَتَ اللَّهِ عَلَى الْكَاذِبِينَ.

అతనిని ముబాహిలా కొరకు ఆహ్వానించెను. కాని ముబాహిలలో తనకు నష్టం వాటిల్లునని గ్రహించిన అతడు, పదే పదే ముబాహిలా కోసం ప్రోత్సహించిన కూడ ముబాహిలాను స్వీకరించలేదు. అందుకు హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక దుఆను వ్రాసి పంపిరి. ఆ దుఆ ను తన పత్రికలో ప్రచురించమని కూడ కోరిరి. ఆ దుఆలో అసత్యవంతుడు, సత్యవంతుని జీవితంలో మరణించవలెనని ఒక ఆంకాక్షను బహిర్గత పర్చిరి. ఆ దుఆను ప్రచురించుటకు కూడ మౌల్వీ గారు సముఖతను చూపించలేదు. పైగా అది ప్రామాణికము కాదని వాదించసాగిరి. అంతేగాకా అసత్యవంతుడే ఎక్కువ కాలం జీవించునని , ఆ దుఆ విధానం సరైనది కాదని, దేవుని కార్యము కూడ ఇందుకు నిదర్శనమేనని, అందువలనే హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత కూడ ముసల్మ కజ్జాబ్ చాలా కాలం వరకు జీవించియే ఉన్నాడని తిరస్కరించెను. అతని ప్రకటనే ప్రామాణికముగా తీసుకున్న అల్లాహ్ తాలా అతని ప్రామాణికమును అనుసరించే అతనిని శిక్షించెను. ఆ మౌల్వీ కి చాలా కాలం వరకు జీవితంను ప్రసాదించెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పరమపదించిన తరువాత కూడ చాలా కాలం వరకు జీవించే యున్నాడు. ఆ విధముగా ఆ మౌల్వీ తన ప్రచురణలతో ముసల్మా కజ్జాబ్‌తో పోలికలు కల్పించుకున్నాడు.

**( పేజిలో చదువుము)**

## యుగ పురుషుడు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉపదేశము

కేవలం మాటల ద్వారనే కాకుండా ఆచరించి చూపగల వారి అవసరమే మాకు గలదు.......... ఇస్లాం ప్రచార నిమిత్తం ఇట్టి స్వభావం గల వారి పర్యటనలే శ్రేయస్కారం, కాని ఈ మార్గంలో తమ జీవితాలను అర్పించగల ఇట్టి యోగ్యులు ఎలా చేజిక్కగలరు, ఇస్లాంను వ్యాపింపజేయుట కొరకు ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అనుచరులు కూడ సుదూర ప్రాంతాల పర్యటనలకు వెళ్ళేవారు, నేడు చైనా దేశంలో నున్న కోట్లాది ముసల్మానులను గమనించి నట్లయితే ఆ దేశంనకు కూడ ప్రవక్త గారి అనుచరులు చేరుకున్నట్లు తెలుస్తుంది.

నేడు కూడ ఆ విధముగానే ఇరవై లేదా ముప్పై మంది వివిధ సుదూర దేశాలకు వెళ్ళినట్లయితే ప్రపంచంలో ఇస్లాం ప్రచారంను అతి తొందరగా వ్యాపింప జేయగలము, కాని ఎప్పటి వరకయితే మా ఆశయంతో తృప్తి చెందు వ్యక్తులు తారసపడరో అప్పటి వరకు మేము వారికి పూర్తి అధికారములు ఇవ్వలేము, ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అనుచరులు ఎంతటి శ్రమజీవులు, తృప్తి గల వారనగా కొన్ని సంధర్భాలలో కేవలం చెట్ల ఆకులనే భుజించి ఆకలి తీర్చుకొనేవారు......

కావునా జమాఅత్ సేవ దృక్పథంతో ఒకవేళ ఇట్టి ప్రావీణ్యం మరియు అర్హతలు గల వ్యక్తులు ముందుకు వచ్చి వారు కేవలం ఈ జమాఅత్‌ను గూర్చి ఇతరులకు తెలియ జేసిన కూడ చాలా లాభము చేకూరుతుందనే నమ్మకము ఏర్పడగలదు.

**(మల్ఫూజాత్ సంపుటి 10, పుట 241-242)**

## తహరీక్-ఏ-జదీద్ చివరి రెండు మాసాలు, వంద శాతం చందా చెల్లింపులకై జమాఅత్ సభ్యులకు వినతి.

తహరీక్-ఏ-జదీద్ చందా చెల్లింపు వాగ్దానాల పరంపర నవంబర్ ఒకటవ తేది నుండి అక్టోబర్ 31 వ తేది వరకు కొనసాగుననే విషయము జమాఅత్ సభ్యులందరికి తెలుసు. ఈ విధముగా చూసినచో 31 ఆగష్టు వరకు 10 మాసాలు పూర్తి అయినాయి. తహరీక్-ఏ-జదీద్ చందాను త్వరగా చెల్లించు విషయమును గూర్చి తహరీక్-ఏ-జదీద్ పథకము ప్రారంభకులు సయ్యద్నా హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర) ఇట్లు తెల్పిరి: " తహరీక్-ఏ-జదీద్ చందాను త్వరగా చెల్లించుట వైపు జమాఅత్ సభ్యులు ప్రత్యేక శ్రద్ధను చూపాలి. సంవత్సరము చివరి వరకు చెల్లించవచ్చునని భావించరాదు. ఒక రోజుకు లభించే పుణ్యఫలమును కూడ తక్కువ అంచనా వేయకూడదు. దానిని వదిలి వేయకూడదు."

**(ప్రసంగము మజ్లిస్ ముషావరత్ ఫిబ్రవరి 12, 1936 )**

ప్రపంచ వ్యాప్తముగా ధార్మిక ప్రచారము మరియు ధార్మిక విస్తరణ కోసం తహరీక్-ఏ-జదీద్ చందాను అధికముగా ఖర్చు చేయడం జరుగుతుంది. కావున తహరీక్-ఏ-జదీద్ సెక్రటరీలను ఉద్దేశించి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర) ఇలా హితబోధ చేసిరి: " తహరీక్-ఏ-జదీద్ నిర్వాహణ కార్యకలాపాల దృష్ట్యా అత్యవసరముగా ధనమును ఖర్చు చేయవలసి ఉంటుంది. కావున సెక్రటరీలు చందాను తమ వద్ద ప్రోగు చేసుకోకుండా వెను వెంటనే ఆర్థిక విభాగమునకు చెందిన సెక్రటరీకి చందాను పంపుటకు ప్రయత్నించాలి. "

**(మాలి ఖుర్బాని, పుట 34)**

ఇందుమూలముగా జిల్లా అధ్యక్షుల వారితో, స్థానిక అధ్యక్షుల వారితో, జమాఅత్ అధ్యక్షుల వారితో, సెక్రటెరి తహరీక్-ఏ-జదీద్ వారితో చేయు మనవి ఏమనగా, తమ తమ జమాఅత్ యొక్క వార్షిక బడ్జెట్‌ను పున:పరిశీలించుతూ నూటికి నూరు శాతం చందా వసూలు చేయబడుటలో ఇన్‌స్పెక్టర్ తహరీక్-ఏ-జదీద్ గార్లకు సహకరించగలరు. ఈ విధముగా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా దుఆల ప్రతిఫలములను పొందు భాగ్యమును కూడ సాధించుకోగలరు.

మీ ప్రయత్నాలన్నింటిని అల్లాహ్ తాలా స్వీకరించుగాకా! జమాఅత్ సభ్యుల ధన, మాన, ప్రాణాలలో అసాధరణమైన శుభములను కల్గించుగాకా!. వారిపై తన అపార దయా, కరుణా కటాక్షాలను కురిపించుగాకా!. (ఆమీన్).

**(వకీలే మాల్ తహరీక్-ఏ-జదీద్, ఖాదియాన్.)**

## 123వ జల్సా సాలాన ఖాదియాన్

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 123వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు **29, 30, 31 డిసెంబర్ 2017 ( శుక్ర, శని, ఆది వారాలు)** తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్థనలు చేయగలరు. జజాకుముల్లాహ్.

**( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)**

EDITOR
SYED RASOOL NIYAZ
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

The Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్

Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516

POSTAL REG NO GDP-38/2017-2019, **Vol. 2. Thursday, 21 sep 2017 Issue No. 38**

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com

ANNUAL SUBSCRIPTION:Rs.300/- (Per Issue: 6/- ) (WEIGHT: 20-50, grms / issue)


# హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్య నిరూపణ, దైవ నిదర్శనముల ఆధారముగా

## ఉపన్యాసము : వార్షిక బహిరంగ సభ ఖాదియాన్,

**ఉపన్యాసకులు: గౌ॥ ముజఫ్ఫర్ అహ్మద్ నాసిర్, నాజిర్ ఇస్లాహ్ ఈ ఇర్షాద్ మర్కజియ్య ఖాదియాన్**

كَتَبَ اللّٰهُ لَأَغْلِبَنَّ أَنَا وَرُسُلِي إِنَّ اللّٰهَ قَوِيٌّ عَزِيزٌ ﴿المجادلة:٢٢﴾

**అనువాదము:–** అల్లాహ్ తాలా మరియు అతని ప్రవక్తలు మాత్రమే ఎల్లప్పుడు విజయము పొందెదరని అల్లాహ్ నిర్ధారించెను. నిశ్చయముగా అతడు సర్వశక్తి మంతుడు, సర్వాధికారి.

**దైవ సజ్జనులు ఇతరులపై విజయము సాదించెదరు,**
**నా కోసం దైవం నుండి ఈ నిదర్శనము వచ్చును,**
**దేవుడు మిమ్ములను నాశనం చేయును, నాకు గౌరవం నొసంగును.**
**ఓ వ్యతిరేకులారా ! ఇప్పుడు ఈ అద్భుతం బహిర్గతము కానున్నది.**

ధార్మిక ప్రపంచ చరిత్రను పరిశీలించినచో మనకు తెలియు వాస్తవమేమనగా, ప్రపంచం వినాశనమునకు చేరునప్పుడు, మానవుడు తన ఆరాధ్య దైవమును మరిచి, అధర్మం, అన్యాయము, దౌర్జన్యం, దౌర్భాగ్యపు పనులలో చిక్కినప్పుడు, అలాహ్ తాలా తన వాగ్దానం ప్రకారం మానవ జాతి సంస్కరణ, మానవ జాతికి తమ వాస్తవమైన ఆరాధ్యదైవమును గూర్చి వివరించుటకు, సృష్టి కర్తతో పటిష్టమైన అనుబంధమును ఏర్పరుటకు అల్లాహ్ తాలా తన అవతార పురుషులను అవతరింపజేసినాడు. అల్లాహ్ తాలా తన ప్రవక్తలను ప్రపంచమునకు పంపిన ప్రతీ సారి, ఆ ప్రవక్తలు, అవతారులు అవమానంనకు గురి అవుతూ ఉండేవారు. అంతేగాకుండా వారు (అ) తమ లక్ష్యములను చేరు కోకుండ ఉండుటకు వ్యతిరేకులు, సత్య తిరస్కరులు ఆటంకములు, అవరోధములు కల్పించుటకు తమ పూర్తి శక్తి సామర్థ్యాలను ఖర్చు చేసేవారు. అలాంటి వారిని గూర్చి అల్లాహ్ తాలా ఇట్లు తెలిపెనుః

يَا حَسْرَةً عَلَى الْعِبَادِ مَا يَأْتِيهِم مِّن رَّسُولٍ إِلَّا كَانُوا بِهِ يَسْتَهْزِئُونَ ﴿يس:٣١﴾

అల్లాహ్ తాలా కూడ తన ప్రవక్తలను, అవతార పురుషులను ఏనాడు ఒంటరిగా, నిస్సహాయులుగా వదిలి వేయకుండా ఎల్లప్పుడూ తన వాగ్దానము ప్రకారం వారికి సహాయ సహకారములు అందించుచూ వారిని విజేయులుగా, ప్రయోజకులుగా తీర్చిదిద్దెనని ధార్మిక ప్రపంచ చరిత్ర కూడ ఇందుకు సాక్ష్య మిచ్చుచున్నది. తన వాగ్దానమును గూర్చి అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు.

إِنَّا لَنَنصُرُ رُسُلَنَا وَالَّذِينَ آمَنُوا فِي الْحَيَاةِ الدُّنْيَا وَيَوْمَ يَقُومُ الْأَشْهَادُ ﴿مومن:٥٢﴾

అనగా , మేము తప్పకుండా మా ప్రవక్తలకు, మా ప్రవక్తలను విశ్వసించిన వారికి ఈ ప్రపంచములో , ఆ పరలోకములో ఎల్లవేళల సహాయమును అందించెదము.

మరల ఇట్లు తెలిపెను.

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ ۔ فَمَا

وَمَنْ أَظْلَمُ مِمَّنِ افْتَرَىٰ عَلَى اللّٰهِ كَذِبًا أَوْ كَذَّبَ بِآيَاتِهِ إِنَّهُ لَا يُفْلِحُ الظَّالِمُونَ

﴿سورة الأنعام:٢٢﴾

ఒకవేళ ఈ ప్రవక్త తెలిసి కూడ మాపై అసత్య ఆరోపణలు చేసినచో మేము అతని కుడి భాగమును పట్టుకొని అతని జీవనాడిని కోసివేయుదుము. అనగా అతనికి మేము అందించు సహాయ సహకారములను నిలిపివేసి, అతని నాశనమునకు తగిన ఏర్పాట్లు చేయుదుము.

తెలిసి కూడ అల్లాహ్ తాలాపై ఆరోపణలు చేయువారి కన్నా లేదా అతని సూక్తులను తిరస్కరించు వారి కన్నా దౌర్భాగ్యులు మరెవరైన ఉండునా?. వాస్తవమేమనగా దౌర్జన్యం చేయువారు విజయమును సాధించలేరు.

పవిత్ర ఖుర్‌ఆన్ యొక్క ఈ సూక్తుల ద్వారా అల్లాహ్ తాలా రెండు నిబంధనలను తెలియజేయడం జరిగినది. మొదటి నిబంధన ఏమిటనగా అతడు తన ప్రవక్తలకు సహాయ సహకారములు అందించును. రెండవ నిబంధన ఏమిటనగా ఎవరైన తెలిసి కూడ అల్లాహ్ తాలాపై ఆరోపణలు చేసినచో, లేదా ఒక కల్పితాన్ని ప్రజల ముందు ప్రస్తావించినను అలాంటి వారికి అల్లాహ్ తాలా తన సహాయ సహకారములను నిలిపివేయును. పైగా వారిని నాశనము చేయును. ప్రపంచమంతటికీ వారు ఒక వినాశన గుర్తుగా మిగిలిపోవుదురు.

ఆ దైవ సాంప్రదాయము మరియు అనాధిగా కొనసాగుచున్న ఈ సృష్టి ధర్మము ప్రకారము హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాం వాగ్దానాలను మనము కూలంకుశంగా పరిశీలించినచో వారి నిజాయితి మనకు సూర్యుని వెలుగు వలె కనిపిస్తుంది. అంతేగాకా వారి విజయాలను వీక్షించినచో వారు దైవ ప్రవక్తలనుటలో ఎవరికి ఎలాంటి సందేహము, సంశయములు కలుగవు.

వారు అవతారులని వాగ్దానం చేసిరి. ఫలితముగా ధార్మిక పండితులు, ధనవంతులు, ఆస్థాన విద్వాంసులు, అన్య ధర్మ పండితులు, అధికార పక్షం, సామాన్య ప్రజానికం ఇలా అందరు వారి(అ)కి వ్యతిరేకముగా పోరాడుటకు సిద్ధపడిరి. ధనవంతులు, సంపన్నులు వారి ధనము, వారి ప్రతిష్టలతో వారి(కి) వ్యతిరేకముగా చర్యలు ప్రారంభించిరి. అన్య ధర్మాల పండితులు కూడ వారికి సహకరించిరి. వారి పట్ల ప్రజలలో విద్వేషమును కల్పించిరి. వారిని విశ్వసించు వారిని పూర్తిగా వెలివేసిరి. వారితో ఉన్న తమ బంధాలను కూడ తెగతెంపులు చేసుకొందుమని భయ భ్రాంతులకు గురి చేసిరి. అన్ని రకాలుగా హింసించే మార్గాలను ఎంచుకోవడమే గాకా, వారిని దూషించే కార్యక్రమములను కూడ చేపట్టిరి. వారి(అ)కి భిన్నముగా మార్గభ్రష్టత్వపు ఆదేశములు జారి చేయించుటకు మక్కా, మదీనాలకు కూడ వెళ్ళిరి. మొత్తానికి తమవారు, ఇతరులు అందరు కూడ వారిని అంతమొందించాలని పూర్తి శక్తి సామర్థ్యాలతో ప్రయత్నించిరి. అంతేగాకా తమ జీవితమునంతయు వారి(అ) వ్యతిరేక కార్యక్రమాలలో ఖర్చు చేసిరి. కాని దేవుని మహత్యము మరొకసారి తన అద్భుత శక్తిని ప్రదర్శించినది. వ్యతిరేకుల తూఫాన్ నుండి సురక్షితముగా, క్షేమముగా విజయవంతముగా వారిని ఒడ్డుకు చేర్చినది. ఇది కేవలం అల్లాహ్ తాలా అనుగ్రహము మరియు అతని సహాయ సహకారములకు ఒక తేజోవంతమైన నిదర్శనము. ప్రాపంచిక, స్వీయకృత ప్రయత్నాలు ఏ మాత్రం కావు. అల్లాహ్ తాలా సహాయ సహకారముల తేజస్సుతో వారి (అ) నిజాయితి ఉదయించే భానుడి వలె దగదగ కాంతులీనెను.

(1) తెలిసి కూడ తనపై ఆరోపణలు చేసేవారికి ఎక్కువ జీవితకాలంను ప్రసాదించునని అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో తన సాంప్రదాయమును వెల్లడించెను. కాని వారు(అ) తమ దైవ వాణులను ప్రచురించిన పిదప ఈ కాలపు సంస్కర్తనని, మసీహ్ మౌవూద్‌నని వాగ్దానము చేసిన తరువాత కూడ

( 10 వ పేజిలో చదువుము)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz